# నిజం చెప్పుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 08-04-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:140 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## హరీశ్ రావు హౌస్ అరెస్ట్

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న ఆయనను పోలీసులు గృహనిర్బంధం చేయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తనను హౌస్ అరెస్ట్ చేయడంపై హరీశ్ మండిపడ్డారు.




### విజయన్ వాడిన
# గణాంకాలు బీఆర్ఎస్‌వి

**'నీ పో, మోనే విజయన్!' అంటూ కేరళం సీఎంకు రేవంత్ కౌంటర్**

- పినరయి విజయన్ విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి ఘాటు స్పందన
- మా 28 నెలల పాలనను కేరళం 70 ఏళ్ల ప్రగతితో పోల్చడం తగదన్న రేవంత్
- తన ప్రభుత్వ విజయాలు వివరించేందుకు తిరువనంతపురం వస్తానని ప్రకటన
- కేరళ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చింది
- తెలంగాణలో కేసీఆర్ ను ఎలా మార్చారో.. కేరళలో కూడా విజయన్ ను మార్చేస్తారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్07,(నిజం చెప్పుతాం)**

సుస్థిరాభివృద్ధిలో తెలంగాణ ఆరో స్థానంలో ఉందంటూ కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ 'ఎక్స్' వేదికగా చేసిన విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఇది అసంబద్ధ పోలిక అని పేర్కొంటూ, వాస్తవ గణాంకాలతో కూడిన ఆరు పేజీల సుదీర్ఘ లేఖను సోమవారం విడుదల చేశారు. విజయన్ చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ, మలయాళంలోనే చురక అంటించారు. విజయన్ తన ఆరోపణలకు వాడుకున్న గణాంకాలు 2023-24కి సంబంధించినవని, అవి తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చివరి దశలోనివని రేవంత్ గుర్తుచేశారు. కేరళంలో విజయన్ సర్కారు 120 నెలలుగా అధికారంలో ఉందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 28 నెలలే అయ్యిందని పేర్కొన్నారు. 70 ఏళ్ల కేరళ ప్రస్థానాన్ని తమ 28 నెలల పాలనతో పోల్చడం విజయన్ వంటి సీనియర్ నేత స్థాయికి తగదని హితవు పలికారు. గత 60 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాల కృషి, గల్ఫ్ దేశాల నుంచి వస్తున్న విదేశీ మారకద్రవ్యం వల్లే కేరళంలో పేదరికం తగ్గిందని, ఆ ఘనత కేవలం ఎల్డీఎఫ్ ప్రభుత్వానిది కాదని రేవంత్ స్పష్టం చేశారు.



### ఇరాన్‌కు దగ్గరవుతున్న
# పాక్

- ఈ నెలలో యూఏఈకి 3.5 బిలియన్ డాలర్లు చెల్లించనున్న పాకిస్థాన్
- అప్పును రోలోవర్ చేయడానికి నిరాకరించిన యూఏఈ

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్07**

తీవ్ర అప్పుల భారంతో కుంగిపోతున్న పాకిస్థాన్ మరో పెను ఆర్థిక సంక్షోభం అంచున నిలిచింది. ఈ నెలలోనే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కు 3.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.29 వేల కోట్లు) భారీ రుణాన్ని తిరిగి చెల్లించాల్సి రావడమే ఇందుకు కారణం.

### ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు
# భారీ వర్ష సూచన

**మూడు రోజుల పాటు ఏపీ, తెలంగాణకు వర్ష సూచన**

**హైదరాబాద్,ఏప్రిల్07,(నిజం చెప్పుతాం)**



తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురవబోతున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఓవైపు మండుతున్న ఎండలు, మరోవైపు వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో విచిత్రమైన పరిస్థితి నెలకొననుంది.

### ఏబీఎన్ ఆఫీస్ వద్ద
# వైసీపీ శ్రేణుల ఆందోళన

- ఆర్కే వీకెండ్ కామెంట్ కథనంపై వైసీపీ శ్రేణుల నిరసన
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం ముట్టడికి యత్నం

**అమరావతి,ఏప్రిల్07,(నిజం చెప్పుతాం)**



ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు.



### తిరుమలలో తగ్గిన
# భక్తుల రద్దీ

- తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ
- శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటల సమయం
- 7 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు

**తిరుమల,ఏప్రిల్07,(నిజం చెప్పుతాం)**

తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 6 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు.

### తెలంగాణ డీజీపీ కాన్వాయ్
# ట్రయల్ రన్‌లో ప్రమాదం

**ట్రయల్ రన్ సందర్భంగా ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టిన మరో వాహనం**

**హైదరాబాద్,ఏప్రిల్07,(నిజం చెప్పుతాం)**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కాన్వాయ్ ట్రయల్ రన్ సందర్భంగా ప్రమాదం చోటు చేసుకుంది. డీజీపీ పర్యటనకు ముందు భద్రతా ఏర్పాట్లలో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం సమీపంలో పోలీసులు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ క్రమంలో వెంకటాపురం వద్ద వాహనాలు వేగంగా వెళుతుండగా ఒక పోలీసు వాహనం అదుపుతప్పి ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టింది.




### హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల
# డ్రగ్స్ స్వాధీనం

**చిలకలగూడ, సనత్ నగర్, ఆదిభట్ల పోలీసుల సంయుక్త ఆపరేషన్**

**హైదరాబాద్,ఏప్రిల్07,(నిజం చెప్పుతాం)**

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు.





### ఆర్బీఐ నిర్ణయానికి ముందు
# మార్కెట్ల దూకుడు

- వరుసగా నాలుగో రోజు లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- 507 పాయింట్లు పెరిగి 74,616 వద్ద స్థిరపడిన సెన్సెక్స్
- రిజర్వ్ బ్యాంక్ పాలసీ సమీక్ష నిర్ణయానికి ముందు కొనసాగిన కొనుగోళ్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్07,(నిజం చెప్పుతాం)**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల బాటలో పయనించాయి. ట్రేడింగ్ చివరి గంటలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 507.73 పాయింట్లు పెరిగి 74,616.58 వద్ద స్థిరపడింది.

### ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ
# సింగిల్ డిజిట్‌కు పరిమితం

- కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం పగటి కలలు కంటున్నారన్న హరీశ్ రావు
- రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారని ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదన్న హరీశ్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్07,(నిజం చెప్పుతాం)**

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదని, సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధితులను కలవడానికి బయలుదేరడంతో పోలీసులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. శంషాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించిన పోలీసులు, ఆ తర్వాత వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని, తాను మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదని వ్యాఖ్యానించారు. గత రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సింగిల్ డిపాజిట్‌కు పరిమితమవుతుందని అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదని, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించరాదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు తమను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు.



### పాతబస్తీని మజ్లిస్‌కు
# రాసిచ్చారా?

**హైదరాబాద్ పాతబస్తీలో బెంగాలీలు ఉండలేని పరిస్థితి ఏర్పడింది: బండి సంజయ్**

**హైదరాబాద్,ఏప్రిల్07, (నిజం చెప్పుతాం)**

హైదరాబాద్ పాతబస్తీలో శాంతిభద్రతలు క్షీణించాయని, అక్కడ బెంగాలీ కుటుంబాలు నివసించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పాతబస్తీకి ఒక రూల్, ఇతర ప్రాంతాలకు మరో రూల్ అమలు చేస్తున్నారా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. నిన్న రాత్రి పాతబస్తీలోని బెంగాలీ కుటుంబాలతో బండి సంజయ్ సమావేశమయ్యారు. 'ముఖ్యమంత్రి గారూ.. పాతబస్తీని ఏమైనా మజ్లిస్‌కు రాసిచ్చారా?

### ఎల్లప్పుడూ ప్రజల పక్షానే
# నిలబడతాం

- బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్.. తమకు అరెస్టులు కొత్త కాదని వ్యాఖ్య!
- పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నేతల నిర్బంధం
- ప్రభుత్వ చర్యలను పిరికిపంద చర్యలుగా అభివర్ణించిన కేటీఆర్

**హైదరాబాద్,ఏప్రిల్07, (నిజం చెప్పుతాం)**



పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.

# జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ బ్యాడ్మింటన్‌కు ఎంపిక

**- రాధిక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని కల్కి అశోక శివాని**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మణుగూరు ఏప్రిల్ 07 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం, మణుగూరు మండలం స్థానిక రాజీవ్ గాంధీ నగర్ లోని రాధిక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి జి. కల్కి అశోక శివాని 10వ తరగతి జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక అయిందని పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి కఠిన సాధన తో జాతీయస్థాయికి ఎంపిక కావడం ఆమె పట్టుదల, కృషి, నిబద్ధతకు నిదర్శనం ఈ గొప్ప విజయానికి ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని క్రీడల వల్ల ఆరోగ్యం క్రమశిక్షణ మెరుగుపడుతుందన్నారు ఈ సందర్భంగా ఇదే పాఠశాల నుండి ఈ సంవత్సరం జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ హాకీ పోటీలో పాల్గొన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి మా పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జయసింహారెడ్డి, సంపత్ రెడ్డి, పగడాల సతీష్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, నూకారపు రమేష్ పాఠశాల ప్రిన్సిపల్ యమ్. నరేష్ కోఆర్డినేటర్లు ఉషా ,కీర్తి పి ఈ టి నరేందర్ ,చంద్రకళ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ. శిక్షణ తరగతులు





**బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి...**

చర్ల ఏప్రిల్ 7 (నిజం చెపుతాం)బిజెపి చర్ల మండల కార్యాలయం మండల అధ్యక్షులు నూప రమేష్ అధ్యక్షతన మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రసంగిస్తూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కు పార్టీ సిద్ధాంతాలు అవగాహన కల్పించడం మరియు ఎన్నికల సంసిద్ధత కోసం ప్రశిక్షణ అభియాన్ కార్యశాల ఈ నెల 10.11 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం లోని . చర్ల. వెంకటాపురం. వాజేడు. మండలాల కార్యకర్తలు అందరికీ కలిపి వాజేడు లోని హరిత హోటల్ నందు 24గంటల కార్యశాల ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. కార్యశాల కేంద్రంగా స్కాన్ చేసి ప్రతి కార్యకర్త తన హాజరు మరియు వివరాలు అప్లోడ్ చేయవలసి ఉంటుందని. అన్నారు. మండలం లోని ప్రతి కార్యకర్త ఈ శిక్షణ తరగతుల కు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ శిక్షణ తరగతుల కు హాజరైన కార్యకర్తల కు రాబోయే పార్లమెంట్ ఎన్నికల వరకు పార్టీ కల్పించే పదవులు పొందడానికి అర్హత ఉంటుంది అని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ. జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం. వెంకటాపురం మాజీ అధ్యక్షులు రఘురామ్. కార్యదర్శులు శ్రీనివాస చారి. విశ్వనాథం మాధవరావు. ఇర్పా సుబ్బారావు. పర్శిక వినయ్. సరియం ధర్మ రాజు బోడిక. సందీప్. సమ్మయ్య తరుణరెడ్డి లోక నాదం. వెంకటేశ్వర్లు సొంత పూరి. సతీష్ ఇర్పా జస్వంత్. తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్... తహసిల్దార్‌ను బదిలీ చేయండి..





**-గోండ్వానా రాష్ట్ర అధ్యక్షులు పాయం..**



చర్ల ఏప్రిల్ 7 (నిజం చెపుతాం) కలెక్టర్ సార్ చర్ల తాహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న. ఎం. శ్రీనివాసరావును తక్షణమే ఇక్కడి నుండి బదిలీ చేయాలని గోండ్వా నా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. చర్లలో మంగళవారం జరిగిన ఓ ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన తాహసిల్దారుల బదిలీల్లో చర్ల తాసిల్దార్ ను కూడా జిల్లా కలెక్టర్ సార్ బదిలీ చేసి ఉంటే బాగుండేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారని అన్నారు షెడ్యూల్ ప్రాంతమైన చెల్లెలు అనేక అక్రమాలు గ్రావెల్ మట్టి ఇసుక మరియు ఎల్ టి ఆర్ 1/70 చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వ భూముల ఆక్రమణ లు జరుగుతున్నాయని మండల మేజిస్ట్రేట్ కు ఆదివాసి సంఘాలు ఫిర్యాదు చేస్తే ఒకటి వినండి అనే పదం తో మొదలు పెట్టి ఇచ్చిన ఫిర్యాదులు నెలలు గడుస్తున్న అవి ఏమాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు తాహసిల్దార్ కళ్ళముందే షెడ్యూల్ చట్ట ఉల్లంఘన జరుగుతా ఉంటే నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటూ ప్రజలకు గాని ప్రజా సంఘాలకు ఏమాత్రం జవాబుదారితనం లేదని తక్షణమే బదిలీ చేసి పనిచేసే తాసిల్దార్ ను నియమించాలని గతంలో పనిచేసిన తాసిల్దార్ వీరెల్లి నాగేశ్వరరావు రిటైర్డ్ వారు పనిచేసిన కాలంలో ఇసుక మాఫియా గ్రావెల్ మాఫియా ఇలా అనేక జీరో దందా కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపారని తెలిపారు ప్రస్తుత తాహసిల్దార్ విదులలో రాత్రి పగలు తేడా లేకుండా అనేక అక్రమాలు లారీలు ట్రాక్టర్లు తో జరుగుతున్నాయని ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా. ఇది నా దృష్టికి రాలేదని సమాధానం చెపుతున్నారని ఏజెన్సీ ప్రాంతామే కాదనే భ్రమలో ఉన్నారని అలాంటి అధికారి ఈ ప్రాంతంలో విధులు నిర్వహించవలసిన అవసరం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ కూడా షెడ్యూల్ ప్రాంతంలో పనిచేస్తున్న తాహసిల్దారులకు చట్టాల అమలు కు దిశ నిర్దేశించడం చాలా అవసరమని ఏజెన్సీలో గిరిజన చట్టాలు మొత్తం రెవిన్యూ పంచాయతీ సెక్రెటరీల కను సన్నలోనే నిర్వీర్యం అవుతున్నాయని ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.

షెడ్యూల్ ఏరియా అని రికార్డులో మాత్రమే తప్ప ఐఏఎస్ ఆఫీసర్ నుండి తాసిల్దారు వరకు ఏమాత్రం గిరిజన చట్టాలను పరిగణలో కి తీసుకోవడం లేదని విమర్శించారు..

# అప్పుల ఊబిలో మరో ప్రాణం బలి

**చెట్టుకు ఉరివేసుకుని రైతు ఆత్మహత్య.**

మధిర/సకినవీడు: ఏప్రిల్ 7 నిజం చెపుతాం అప్పుల బాధలు తాళలేక ఓ వ్యక్తి నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన గురువారెడ్డి, సకినవీడు గ్రామ శివార్లలోని పెద్ద వంటకాలు ప్రాంతంలో గల మర్రి చెట్టుకు ఉరివేసుకుని ప్రాణాలు విడిచారు. స్థానికుల కథనం ప్రకారం, గత కొంతకాలంగా గురువారెడ్డి అప్పుల వేధింపులతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అప్పులు తీర్చే మార్గం కనిపించక, ఆ ఒత్తిడిని తట్టుకోలేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని చూసిన గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక కష్టజీవి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం ఆ గ్రామంలో విషాద ఛాయలు నింపింది.



# రైల్వే డబుల్ లైన్ భూ నిర్వాసితుల పరిహారంపై కలెక్టరేట్‌లో కీలక



ఖమ్మం,సింగరేణి ఏప్రిల్ 7(నిజం న్యూస్):సింగరేణి మండల పరిధిలోని డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్ వరకు నిర్మిస్తున్న రైల్వే డబల్ లైన్ పనుల్లో భాగంగా భూములు కోల్పోతున్న కోమట్లగూడెం గేట్ కారేపల్లి, మరియు కమలాపురం రెవెన్యూ పరిధిలోని రైతులతో ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. గౌరవ జాయింట్ కలెక్టర్ గారు మరియు ఎస్.డి.సి (రాణజ) మేడం గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో భూ నిర్వాసితులకు చెల్లించాల్సిన ఎకరం భూమి 'అవార్డు' ధరపై చర్చించారు.

**సమావేశ వివరాలు:**

ఈ సమావేశంలో మూడు రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులు, గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్, కమలాపురం నుండి కోటి అప్పారావు, పాండియా నాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

**ప్రధానాంశాలు:**

రైతుల డిమాండ్: సాగు భూమిని కోల్పోతున్న తమకు ఎకరానికి 19 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని రైతులు జాయింట్ కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.

అధికారుల ప్రతిపాదన: కలెక్టర్ గారి ఆదేశానుసారం ప్రస్తుతం ఎకరానికి 18 లక్షల రూపాయల వరకు కాంపెన్సేషన్ అవార్డు ఇవ్వగలమని జాయింట్ కలెక్టర్ గారు రైతులకు వివరించారు.

రైతుల అంగీకారం: సుదీర్ఘ చర్చల అనంతరం, రైతులందరూ సమష్టిగా నిర్ణయించుకుని ఎకరానికి 18 లక్షల 50 వేల రూపాయలు ఇస్తే భూములు ఇచ్చేందుకు సిద్ధమని స్పష్టం చేస్తూ ఎస్.డి.సి మేడం గారికి వినతి పత్రం సమర్పించారు.

**అధికారుల స్పందన:**

రైతుల విన్నపాన్ని సానుకూలంగా విన్న ఎస్.డి.సి మేడం గారు మాట్లాడుతూ.. రైతులు కోరుతున్న ధర (18.50 లక్షలు) విషయంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ తండా ప్రజల సమస్యలపై ఎంపీ రఘురాంరెడ్డి గారికి వినతి



సింగరేణి ఏప్రిల్ 7(నిజం న్యూస్):ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి గారిని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హచ్చు (హర్ష నాయక్) కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యనగర్ తండా మరియు సమీపంలోని ఐదు తండాలకు చెందిన రైతులు, రైతు కూలీలు ప్రతిరోజూ తమ వ్యవసాయ పనుల నిమిత్తం రైల్వే ట్రాక్ దాటి పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. అయితే రైల్వే అధికారులు ట్రాక్ దాటేందుకు అనుమతి నిరాకరిస్తుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతులు సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అనుమతి లేకుండా ట్రాక్ దాటితే కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జరుపుల బాలాజీ చేను సమీపంలోని రైల్వే స్తంభం నెంబర్ ఖూ/5/5 వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి లేదా రైల్వే గేట్ ఏర్పాటు చేయాలని ఎంపీ గారిని కోరినట్లు తెలిపారు. ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని ఎంపీ శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి గారు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సమయపాలన పాటించేందుకే బయోమెట్రిక్ హాజరు విధానం


**పట్టణ పరిశుభ్రత విషయంలో రాజీపడేది లేదు**

**బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత**



మధిర : ఏప్రిల్ 7 నిజం చెపుతాం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ మధిర పట్టణ పరిశుభ్రత విషయంలో రాజీపడేది లేదని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం 5 గంటలకి పాశుద్ధ కార్మికుల బయోమెట్రిక్ విధానాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. మధిర మున్సిపాలిటీలలో పారిశుధ్య, ఇతర సిబ్బంది హాజరును పకడ్బందీగా నమోదు చేసేందుకు, అవినీతిని అరికట్టేందుకు, సమయపాలన పాటించేందుకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయటం జరిగిందని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు విధానంలో ఉదయం, సాయంత్రం రెండు పూటలా పారిశుద్ధ కార్మికుల వేలిముద్ర ద్వారా హాజరును రికార్డ్ చేస్తుంది.. అలాగే వారి జీతాలతో అనుసంధానించబడి ఉంటుంది అని అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకే పారిశుధ్య కార్మికులు, అధికారులు నిరంతరం కృషి వెయ్యాలి అని అన్నారు.

# లక్ష్మీకాంత రెడ్డి కాంగ్రెస్ పార్టీకి... చేసిన సేవలు ఎనలేనివి..




చర్ల ఏప్రిల్ 7 (నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. తేగడ సొసైటీ మాజీ చైర్మన్ ఆవుల లక్ష్మీకాంతారెడ్డి (80). కలివేరు గ్రామ నివాసి ఆయన కొద్ది రోజులనుండి అ నా రో గ్య ం తో బాధపడుతున్నారు ఆయన కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స నిర్వహిస్తుండగా సోమవారం రాత్రి మృతి చెందారు. లక్ష్మీకాంతరెడ్డి ఆయనకు ఓటు హక్కు వచ్చిన అప్పటినుండి కాంగ్రెస్ పార్టీలోనే పనిచేసి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివి. కాంత రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్. మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు. మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి. ఆత్మ రైతు కమిటీ చైర్మన్ ఇందుల బుచ్చిబాబు. మాజీ సొసైటీ చైర్మన్. దినసరపు సంజీవరెడ్డి. సీనియర్ నాయకులు బండారి రామకృష్ణ. గుండె పూడి భాస్కరరావు. ఆవుల పుల్లారావు. పున్నం రామకృష్ణ. గుడపాటి సతీష్. సాల్మన్ రాజ్. పటేల్ వెంకటేశ్వర్లు. రాచకొండ నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ మీడియం శోభారాణి. సర్పంచ్ శ్యామల సీత. మాజీ ఎంపీటీసీ పూనెం నాగమణి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హరీశ్ రావు హౌస్ అరెస్ట్... పరిగి వెళ్లితీరుతానన్న హరీశ్

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న ఆయనను పోలీసులు గృహనిర్బంధం చేయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తనను హౌస్ అరెస్ట్ చేయడంపై హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల భూములపై దండయాత్ర చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్, భువనగిరి వంటి ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన అసైన్డ్ భూములను ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో లాక్కునేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు కోటి రూపాయల విలువైన భూమిని రూ. 10-20 లక్షలకే గుంజుకుంటోందని ధ్వజమెత్తారు.

# అరెస్టు చేసిన పిడిఎస్‌యు నాయకులను వెంటనే విడుదల చేయాలి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 ( నిజం చెపుతాం)ఇంటర్ మీడియట్ బోర్డు ను ముట్టడించిన (పిడిఎస్ యు) నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని (పిడిఎస్ యు) జిల్లా సహాయ కార్యదర్శి రాజు అన్నారు. ముందస్తు అడ్మిషన్లను వ్యతిరేకిస్తూ (పిడిఎస్ యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు ను ముట్టరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్ , ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని ,నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్లు లేకుండా హాస్టల్స్ నడుపుతున్న కళాశాలను తక్షణమే మూసివేయాలని , ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో విచ్చలవిడిగా ఫీజులో వస్తువులు చేస్తున్న పరిస్థితి ఉన్నది దీన్ని అరికట్టడం కోసం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి .వేసవి సెలవుల్లో కళాశాలలు నడుపుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఐ ఐ టి, జె ఈ ఈ తదితర పోటీ పరీక్షల అకాడమిక్ క్యాలెండర్ రూపొందించాలనీ తదితర డిమాండ్లతో ఈరోజు ఇంటర్ బోర్డు ను ముట్టడిస్తున్న ( పిడిఎస్ యు ) నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# జల్లపలి (వి) గ్రామంలో అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టపనకు భూమి పూజ కార్యక్రమం

కోటగిరి, ఏప్రిల్ 7 (నిజం చెపుతాం)నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని జల్లపల్లి (వి) గ్రామం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకు లతా రవీందర్,ఉప సర్పంచ్ ఎం డి సికిందర్,వార్డు మెంబర్లు నాగమణి, సురేష్, లక్ష్మీ బాయ్, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ ఎన్ ఈశ్వర్, డివిజన్ కో కన్వీనర్ నీరడి రవి, రిటైర్డ్ హెడ్మాస్టర్ మేత్రి నాగయ్య, ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు కామారెడ్డి జిల్లా రుశేగాం భూమయ్య, ఎం.ఆర్.పి.ఎస్ మండల కార్యదర్శి రేణి రాములు, సుంకు సుభాష్, నరసయ్య, లాలయ్య,సత్యనారాయణ,



మారుతి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీశ్ రావు హౌస్ అరెస్ట్

నిజం ప్రతినిధి : పరిగి నియోజకవర్గం మాజీ మంత్రి హరీశ్ రావును అదేవిధంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ని ఉదయం నుండి చెంగోముల్ పోలీస్ స్టేషన్, దోమ పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిప్పుతూనే ఉన్నారు అదేవిధంగా కొప్పుల అనీల్ రెడ్డిని చంగోముల్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ చేశారు ఎక్కడి నాయకులను అక్కడే హౌస్ అరెస్ట్ లు చేశారాని కాంగ్రెస్ పార్టీకి భయం పుట్టి ప్రతిపక్షపార్టీ రైతులకు మద్దత్తు ఇస్తాము అన్న ఒక్క పిలుపుకు భయపడి ప్రజల్లో బిఆరెస్ పార్టీ కి మద్దత్తు పెరుగుతుంది అని భయపడి ముందస్తు అరెస్టకు పాల్పడుతున్నారని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయన పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై బాధిత రైతులను కలిసేందుకు వెళ్లడాన్ని అడ్డుకున్నారు. ఈ మేరకు హరీశ్ రావు నివాసం వద్ద భారీ పోలీస్ బలగాలు మోహరించారు. అలాగే మాజీ




మంత్రి సబితతో పాటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా గృహ నిర్బంధం చేశారు. భూములు కోల్పోతున్న రైతుల ఆవేదనను వినేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని హరీశ్ రావు విమర్శించారు

# మిల్లర్ల, దళారీల దోపిడీకి గురవుతున్న రైతన్నలు




### రైతు దోపిడీకి గురవుతుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం

### రాష్ట్రంలో నేటికీ ఎక్కడా కనిపించని ధాన్యం కొనుగోలు కేంద్రాలు


### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి ఏప్రిల్ 7 (నిజం చెపుతాం)నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు ఎండనక వాననక రేయింబవుళ్ళు కష్టపడి పంట పండించి మిల్లర్ల దగ్గరకి దాన్యం అమ్ముకోవడం కోసం రైతులు వెళ్తే, ధాన్యం కొనుగోలు చేయకపోగా వారిని బిచ్చగాళ్ల కంటే హీనంగా చూస్తూ, ఇక్కడ నుండి వెళ్ళమని కసురుకుంటున్నారని, వారికి నచ్చిన విధంగా రోజుకో ధరను నిర్ణయిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారని, అయినా ఈ ప్రభుత్వానికి గానీ, ప్రభుత్వ అధికారులకు కానీ, ఏమీ పట్టనట్లుగా, చోద్యం చూస్తున్నారు తప్ప, రైతులకు అండగా నిలవడం లేదని ఇది చాలా దుర్మార్గం అని సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం రోజు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ వేసంగి పంట చేతికి రావడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, అనేక రకాల తెగుల్లు వచ్చినా కూడా ఎప్పటికప్పుడు తెగుళ్ల బారి నుండి పొలాలను కాపాడుకొని పంట పండించి అమ్ముకొనటానికి వస్తే మిల్లర్లు, దళారీలు దోపిడీ చేస్తున్నారే తప్ప గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని ఆయన అన్నారు. మిల్లర్లు ఒకే ధాన్యాన్ని రోజుకో ధర నిర్ణయిస్తూ కొనుగోలు చేస్తుంటే ఈ అధికారులు కానీ ప్రభుత్వం గానీ అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని, రైతులు దోపిడీకి గురవుతున్నా కూడా ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలోనే రైతులు గుర్తుకొస్తున్నారు తప్ప,ఎన్నికలలో రైతులతో ఓట్లు వేయించుకొని, ఆ తర్వాత రైతులను మర్చిపోవడం పరిపాటి మారిందదని ఆయన అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం గాని, రైతు ఏడ్చిన రాజ్యం గాని బాగుపడ్డ దాఖలాలు ఈ ప్రపంచంలో లేవని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని ఆయన అన్నారు. తమది రైతు ప్రభుత్వం గా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పటికైనా కళ్ళు తెరిచి రైతులు దోపిడీకి గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన అన్నారు. ఇప్పటికే రైతులు దోపిడీ కి నిరసనగా రోడ్లమీదకి వచ్చి ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తున్నారని, ఈ దోపిడీ ఇదే విదంగా ఉంటే రైతులు ప్రతి రోజు రోడ్లమీదకి వస్తారని ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతుందని ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గుర్తించి తగిన చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య, రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, కట్ట నరసింహారావు, పోకల నరసింహారావు, గోధుముల ఈశ్వర చారి, షేక్ నబిసాహెబ్, గోధుమల వెంకటేశ్వర్లు, అచ్చయ్య, షేక్ పీరిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం

### సీపీఐటీయు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి.

నేరేడుచర్ల, ఏప్రిల్ 7 /నిజం చెపుతాం న్యూస్ :- నేరేడుచర్ల సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి మంగళవారం సమావేశంలోమాట్లాడుతూ ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిచేందుకు చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టిన ఆశా కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సీఐటీయు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశాలకు కనీస వేతనం రూ.



26 వేలు చెల్లించాలని, అధిక పని భారం తగ్గించాలని, సీనియార్టీ ప్రకారం సెకెండ్ ఏఎన్ఎంలుగా గుర్తించాలని, ఆశాలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పదవి విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే నిరవాదిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో గరిడేపల్లి మండల సీఐటీయు కన్వీనర్ యాకూబ్, ఆశా వర్కర్లు తులసి, యశోద, మంజుల, స్వర్ణ, విజయరాణి, సునీత, మాధవి, సీత, పావని, ఆశా తదితరులు ఉన్నారు.

# వేసవికాలంలో గేదెలను పట్టణంలోని నేషనల్ హైవే రోడ్డుపై రాకుండా రైతులు శ్రద్ధ తీసుకోవాలి

### రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలి.

### సామాజిక కార్యకర్త యారవ సురేష్.



నేరేడుచర్ల, ఏప్రిల్ 7/నిజం చెపుతాం న్యూస్ :- నేరేడుచర్ల మండల పట్టణ కేంద్రంలో రైతులు గేదెలను రోడ్డుమీదికి రాకుండా జాగ్రత్త వహించాలని మంగళవారం సామాజిక కార్యకర్త యారవ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.బర్రెలకు రైతులు వాటి కొమ్ములకు రేడియం స్టిక్కర్లు వేయడం వల్ల కొద్దిగా ప్రమాదాలు రాకుండా నివారించవచ్చు. పశువులు ఉన్న రైతులకు హెచ్చరిక సామాజిక కార్యకర్త యారవ సురేష్ నేరేడుచర్ల: రానున్నది ఎండాకాలం కాబట్టి రైతులు పొలాలు కోయడం కూడా పూర్తి కావస్తుంది కావున బర్రెలు ఉన్న ప్రతి ఒక్కరు ఎండాకాలంలో పశువులను మేత కోసం ఇ ప్పుడం వల్ల నేషనల్ హైవే లపై రోడ్లపై ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వేసవికాలంలో మేత



కొరత కారణంగా పశువులు ఉన్న రైతులు తమ బర్రెలను రోడ్డుపైకి వదిలేయడం అవి మరి తెంపుకొని రావడం జరుగుతుంది. రాత్రి వేళలో రహదారి మధ్యలో ఉన్న డివైడర్ వద్ద పశువులు నిలబడటం వాహనదారులకు కనపంచక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. వీటివల్ల పశువులన్న రైతులకు ఆర్థిక నష్టంతో పాటు వాహనదారులకు ప్రాణపాలకు ముప్పు కలిగిస్తుంది.. రైతులు సాయంత్రం వేళ పశువులను ఎట్టి పరిస్థితుల్లో వేసవికాలంలో వదల వద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాము. పశువులతో సమ్మర్లో రోడ్డుపై ప్రయాణించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంది. నడిరోడ్డుపై పడుకున్న దగ్గరికి వచ్చిందా అక్క కూడా వాహనదారులకు కనిపించవు . పశువులు ఉన్న రైతులు గమనించగలరు..

# అంగన్వాడీ-2లో చిన్నారులకు బాలామృతం పంపిణీ

### రెండో వార్డ్ కౌన్సిలర్ యారవ లక్ష్మిశ్రీనివాస్.

నేరేడుచర్ల, ఏప్రిల్ 7/నిజం చెపుతాం న్యూస్ :-నేరేడుచర్ల మునిసాలిటీ పరిధిలోని అంగన్వాడీ -2 లోని చిన్నారులకు మంగళవారం రెండవ వార్డు కౌన్సిలర్ యావర లక్ష్మీ శ్రీనివాస్ బాలామృతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పౌష్టికహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చల్లా వెంకటేశ్వరరావు, ఏఎల్ఎయిఎస్సి




కమిటీ సభ్యులు ఉపేంద్ర, చంద్రిక, ఆశా వర్కర్లు గురవమ్మ, దేవకమ్మ, వైష్ణవి తదితరులు ఉన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

### ప్రభుత్వ వైద్యాధికారి పున్న నాగిని ఆధ్వర్యంలో

నేరేడుచర్ల, ఏప్రిల్ 7 /నిజం చెపుతాం న్యూస్ప :-నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని వైద్యాధికారి పున్న నాగిని అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక పీహెచ్సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైన ఆహారం తీసుకునే సమయంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, పౌష్టికహారం తీసుకోవాలని, స్వచ్ఛమైన నీటిని తీసుకోవాలని సూచించారు. పొగ త్రాగుట, మధ్యపానంకు దూరంగా ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోని అవసరమైన




పోషకహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, సూపర్వైజర్ ధనమ్మ, నర్సయ్య, పుష్పావతి, సునీత, రేణుక, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు పునాదులు

### జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

హుజూర్ నగర్ ఏప్రిల్ 7 నిజం చెపుతాం న్యూస్ స్థానిక జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులచే పాఠ్యాంశాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ రేపటి భవిష్యత్తుకు పునాదులు మీరే అని ఎస్ ఏ 2 పరీక్షలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని,వారికి సలహాలు సూచనలు తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని మరియు పాఠశాల ఆవరణను సందర్శించారు వాటి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రేపటినుండి జరుగు సమ్మేటివ్- 2 పరీక్షలను అన్ని



యాజమాన్యాలు కాల నిర్ణయ పట్టిక ప్రకారం నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు మహబూబ్ జానీ, వెంకటయ్య కె.వి.సత్యనారాయణ, లావణ్య, జయమ్మ, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ




హుజూర్ నగర్ ఏప్రిల్ 7 నిజం చెపుతాం న్యూస్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగగిరి ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీ-శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. సమయానికి టీకాలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పొగ త్రాగడం మరియు మద్యపానం నివారించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు నియమితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారుఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, సూపర్ వైజర్ .పద్మ, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ, శివ,ఇందిరాలరామకృష్ణ, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత,ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్య ఇంటర్న్‌షిప్ శిక్షణ






నాగారం,ఏప్రిల్ 08. నిజం చెపుతాంనాగారం మండల పరిధిలోని పసునూరు తెలంగాణ మోడల్ స్కూల్ వృత్తి విద్య విద్యార్థులకు వివిధ రంగాలలో ఇంటర్న్‌షిప్ శిక్షణ అందుతోంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ డా. బల్గూరి చంద్రబాబు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం మార్చి 30, 2026 నుండి ఏప్రిల్ 8, 2026 వరకు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. సూర్యాపేటలోని ప్రముఖ నవీన బ్యూటీ పార్లర్, నాగారం శ్రీ లక్ష్మీ డిజిటల్ ఫోటో స్టూడియో, తుంగతుర్తి సిరి డిజిటల్ స్టూడియో, కొత్తగూడెం ప్రవీణ్ డిజిటల్ స్టూడియోలలో విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. బ్యూటీ అండ్ వెల్నెస్ విభాగంలో నవీన బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు విజయలక్ష్మి విద్యార్థులకు ఫేషియల్, గోల్డెన్ ఫేషియల్, హెయిర్ స్టైల్, డ్రెస్సింగ్ వంటి అంశాలలో శిక్షణ అందిస్తున్నారు. అలాగే మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ విభాగంలో అడోబ్ ఫోటోషాప్, గ్రాఫిక్ డిజైనింగ్ వంటి అంశాల్లో ప్రాక్టికల్ పరిజ్ఞానం అందిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు మెరుగుపడతాయని, పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ అనుభవం ద్వారా భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలు పొందగలరని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ కోఆర్డినేటర్ కిషన్, ట్రైనర్స్ తిరుమల, సాయిరాం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా జిమ్నాస్టిక్స్ పోటీల్లో రాకరజ్ జట్టు ఘన విజయం





శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - న్యూఢిల్లీ ద్వారకలో ఈ నెల ఏప్రిల్ 3 నుండి 5, 2026 వరకు నిర్వహించిన 4వ ఆల్ ఇండియా లెవల్ వైజ్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ 2026-27లో దీప్తిశ్రీ మదీనాగూడ రాకరజ్ జిమ్నాస్టిక్స్ జట్టు అద్భుత ప్రతిభను కనబరిచింది. ఈ పోటీలలో జట్టు 100% స్ట్రైక్ రేట్ సాధించి భవిష్యత్ ఛాంపియన్లుగా నిలిచింది. ఈ పోటీలలో జట్టు సభ్యులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించి విశేష ప్రతిభను ప్రదర్శించారు. లెవల్ 3 బాలురు విభాగంలో మహమ్మద్ కాశిఫ్ హుస్సేన్,అఖిలేష్ లు రజత పతకాలు సాధించగా భువన్,ధర్షత్ ,తేజస్,కృతార్థ్ లో కాంస్య పతకాలు సాధించారు. అదేవిధంగా లెవల్ 3 బాలికలు విభాగంలో ఆరుషి,ఓజల్,అమైరా కాంస్య పతకాలు సాధించారు. లెవల్ 4 బాలికలు విభాగంలో మన్యథ,తన్యాలు కాంస్య పతకాలు సాధించారు. ఈ విజయంతో జట్టు కోచ్ డేవిడ్ క్రీడాకారుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముడ్డిలో పెట్టిన పైపు..!

### మృతి చెందిన యువకుడు!



ఫరూఖ్ నగర్ ఏప్రిల్ 07 నిజం చెపుతాం (శివ) ఇద్దరు స్నేహితులు నవ్వుతూ చేసిన తమాషాతో ఒకరు ప్రాణం కోల్పోయారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సీఐ సీతారాం తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ శివారులోని విజయ నేహా పరిశ్రమలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పవన్, సాయి అనే ఇద్దరు యువకులు పనిచేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఇద్దరు స్నేహితులు నవ్వుతూ తమాషాలాడారు. ఈ క్రమంలోనే సాయి పరిశ్రమలో వాడే గాలి పైపును పవన్ ముడ్డిలో పెట్టాడు. దీంతో పవన్ (20) మరణించాడు. మృతుడు పవన్ సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ సీతారాం తెలిపారు....

# శంకరన్న వచ్చారు.. ఊరికి దారి చూపారు..





### ఎన్ హెచ్ 44 నుంచి భీమారంకు డబల్ రోడ్డు..

### రూ.12 కోట్ల పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన..

### రాయికల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం..

### రవాణా సదుపాయాన్ని ప్రతి పల్లెకు అందిస్తా: ఎమ్మెల్యే

ఫరూఖ్ నగర్ ఏప్రిల్ 07 నిజం చెపుతాం (శివ)ప్రతి పల్లెలోనూ రవాణా సదుపాయాలను మెరుగుపరిచి ఆ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పరిధిలోని ఎన్ హెచ్ 44 నుంచి భీమారం గ్రామం వరకు రూ.12 కోట్లతో నిర్మాణం జరుపుతున్న బీటీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాయికల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే తమ గ్రామాలకు రవాణా సదుపాయం మెరుగవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

### - పల్లె సీమలను ఆదర్శంగా తీర్చి దిద్దుతా..

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గ్రామీణ ప్రాంతాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రతి గ్రామానికి మంచి రోడ్డు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు, భీమారం గ్రామం శివారు వరకు ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు ప్రయాణం సులభతరం అవడంతో పాటు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయయపడ్డారు. నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ... శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటలే!

తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 6 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, నిన్న సోమవారం (ఏప్రిల్ 6) శ్రీ వేంకటేశ్వర స్వామిని మొత్తం 77,294 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 26,796 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారుప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 7 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. రద్దీ తగ్గడంతో సామాన్య భక్తులకు దర్శనం వేగంగా జరుగుతోంది

# మురుగన్ వేలు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ నుండి సుమారు 50 మంది తెలంగాణ జాగృతి పార్టీలో చేరిక





### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ కు చెందిన మురుగన్ వేలు బృందం తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు కొల్లూరు కుమార్ కుర్మ ఆధ్వర్యంలో పాపిరెడ్డి కాలనీ నుండి సుమారు 50 మంది ప్రజలు మంగళవారం రోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతి పార్టీలోకి ఆహ్వానించారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ. కొల్లూరు కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీ నుండి మురుగన్ వేలు మరియు వారి బృందం ఇంతమంది తెలంగాణ జాగృతి పార్టీలో చేరడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. పార్టీలో చేరిన కుటుంబానికి అండగా నేను ఉంటానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పార్టీలో కష్టపడ్డ వారిని తాను ఎన్నడు మరువనని తెలంగాణ జాగృతి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కుమార్ కుర్మ, మురుగన్ వేలు, వాణి, సత్యమ్మ, పద్మ, కిట్టు, నీలిమ, సుమిత్ర, అనూష, సాయి కృష్ణ, మహేశ్వరి, భవ్యశ్రీ, జయమ్మ, గౌరమ్మ, సిద్ధు, అరవింద్, నరేష్, అనిల్, శ్రీనివాస్, రుకమ్మ, చంద్రయ్య, లచమ్మ, గోదావరి, చిత్ర, ఈశ్వరమ్మ, లక్ష్మీ, సువర్ణ, కళావతి, యాదమ్మ తదితరులు తెలంగాణ జాగృతి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు పాల్గొన్నారు.

# లక్ష మంది దివ్యాంగులతో హైదరాబాద్‌లో ఆత్మగౌరవ బహిరంగ సభ



అంబర్పేట్ :ఏప్రిల్:07( నిజం చెపుతాం )దివ్యాంగుల హక్కుల సాధన కోసం లక్ష మంది దివ్యాంగులతో జూలై 15న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో "ఆత్మగౌరవ బహిరంగ సభ"ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఎన్‌పిఆర్‌డీ ఇండియా, స్వైట్ మరియు టీఎండీఏ సంఘాల నాయకులు ప్రకటించారు. ఈ మేరకు ఎన్‌పిఆర్‌డీ ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు దైనంపల్లి మల్లికార్జున్, స్వైటు రాష్ట్ర అధ్యక్షుడు షఫీ అహ్మద్, టీఎండీఏ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి సంయుక్తంగా పోరాట కార్యాచరణను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శారీరక దివ్యాంగులకు ఉద్యోగ రిజర్వేషన్లలో మొదటి రోస్టర్ కేటాయించాలని, స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవులు కల్పించి రాజకీయ భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే తీవ్ర వైకల్యం ఉన్న దివ్యాంగులకు రూ.15,000, సాధారణ దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. అదనంగా, ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దివ్యాంగుల ఐక్యతను చాటేందుకు నిర్వహించనున్న ఈ మహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో భారీ సన్నాహక సమావేశాలు త్వరలో నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డీ ఇండియా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద భిక్షపతి యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మందల గంగారెడ్డి, రాష్ట్ర నాయకులు కాసా ప్రవీణ్, స్వైటు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభారెడ్డి, జూపల్లి సోమేశ్వర్, మహిళా నాయకురాలు లలిత జన, నాయకులు డప్పు స్వామి, మోహన్ కుమార్, బాలరాజు మహేందర్, అలాగే టీఎండీఏ సంఘాల నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### ప్రజల ఆరోగ్యమపై అవగాహన పెంచడం, ఆరోగ్యమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ దినోత్సవం లక్ష్యం

### ర్యాలీని ప్రారంభించిన చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి







షాద్ నగర్ ఏప్రిల్ 7( నిజం చెపుతాం);సమతుల్యమైన ఆహారము, రోజువారి ఖచ్చితమైన వ్యాయామము, పరిశుభ్రంగా ఉండడం, శరీరానికి హాని కలిగించే వ్యసనాలకు దూరంగా ఉండడం, ఒత్తిడిని దూరం చేసుకోవడం, సరియైన నిద్రపోవడం, శరీరానికి సరిపడా నీరు త్రాగడం వలన, సరైన సమయాలలో సరైన వైద్య పరీక్షలు చేయించుకోవడం వలన మానవ సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, ఏ రోగాలు దరిచేరకుండా సుఖమయమైన జీవితాన్ని గడుపుతామని డాక్టర్ స్రవంతి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చించోడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోహెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు ఆరోగ్యమే...మహాభాగ్యం, మన ఆరోగ్యం...మన చేతుల్లో, అయోడిన్ లేని ఉప్పు...ఆరోగ్యానికి ముప్పు, ఆకుకూరలు తిందాం...రక్తహీనతను నివారిద్దాం, మత్తు పదార్థాలు మానుకో...జీవితం సుఖవంతం చేసుకో, తల్లికి పోషణ...బిడ్డకు రక్షణ, చికిత్స కన్నా...జాగ్రత్త మిన్న, ఆరోగ్యపు అలవాట్లు... సిరి సంపదలకు తొలి మెట్లు అని నినాదాలు చేస్తూ ర్యాలీని ముందుకు సాగించారు. ర్యాలీ అనంతరం డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరము ఏప్రిల్ 7వ తేదీన జరుపుకుంటామని, ఈ దినోత్సవం 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ప్రారంభానికి గుర్తుగా ప్రకటించారని, ప్రజల ఆరోగ్యపై అవగాహన పెంచడం, ఆరోగ్యమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ దినోత్సవం లక్ష్యం అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా, ఆరోగ్య కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆరోగ్యవంతమైన సమాజం కోసం సమిష్టి కృషి కి పిలుపునిచ్చారు. ఈ ఏడాది లిటుగెదర్ ఫర్ హెల్త్....స్టాండ్ విత్ సైన్స్ " అనే థీమ్ తో జరుగుతుందని డాక్టర్ స్రవంతి చెప్పారు. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పోషకాహారం తీసుకుని మంచి అలవాట్లను అలవర్చుకోవాలని డాక్టర్ స్రవంతి తెలిపారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు మాట్లాడుతూ మంచి ఆరోగ్య అలవాట్లు చాలా ముఖ్యమని, ఇవి మన శరీరాన్ని , మనసును చురుగ్గా ఉంచుతాయన్నారు మన అలవాట్లు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ జై శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, ఏఎన్ఎంలు, ఆశాలు మరియు హై స్కూలు పిఈటి టీచర్ చంద్రశేఖర్, మరియు విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నార

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# షాద్ నగర్ ముఖ్య కూడలి విస్తరణకు సహకరించండి

**పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకు వినతి పత్రం ఇచ్చిన బిజెపి యువ నాయకుడు కాసోజు శివ**



షాద్ నగర్ ఏప్రిల్ 7( నిజం చెపుతాం)షాద్ నగర్ ముఖ్య కూడలి విస్తరణకు సహకరించాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకు వినతి పత్రం ఇచ్చిన బిజెపి యువ నాయకులు అడ్వకేట్ కాసోజు శివ. ముఖ్యంగా రోజు రోజుకి పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా షాద్ నగర్ ముఖ్య కూడలి ప్రజలకు చాలా ఇబ్బందులకు గురిచేస్తుందని రోడ్డు ఇరుకుగా ఉన్నందున సిగ్నల్స్ పడినప్పుడు వాహనాలు ఒక్కసారిగా కదలలేక ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నప్పటికీ షాద్నగర్ ముఖ్య కూడలిని విస్తరణ చేయకపోవడం దాని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని షాద్ నగర్ ప్రజల సమస్యలను ఈరోజు ఎంపీడీకే అరుణమ్మ దృష్టికి తీసుకువచ్చి వారికి వివరంగా వివరించి ముఖ్య కూడలి విస్తరణ ఆవశ్యకతను వివరించి తెలియచేసి తొందరలోనే షాద్ నగర్ ముఖ్య కూడలిని విస్తరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఈ విషయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలకు సహకరించాలని చెప్పి కోరుతూ మెమోరండం ఇవ్వడం జరిగిందని యువ న్యాయవాది బిజెపి యువ నాయకులు కాసోజు శివ తెలుపుతూ ఇందుకు ఎంపీ అరుణమ్మ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగిందని సాధ్యమైనంత తొందరలో షాద్ నగర్ ముఖ్య కూడలి విస్తరణకు సహకరిస్తానని తెలిపినట్లు బిజెపి యువ నాయకులు కాసోజు శివ సంతోషాన్ని వ్యక్తం చేసి ధన్యవాదములు తెలియజేసారు.....

# రాజురా గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక



నిర్మల్ ఏప్రిల్ 7 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):...లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుకమిటీ అధ్యక్షుడిగా సుందరగిరి ముత్తా గౌడ్ ఉపాధ్యక్షుడిగా నర్సింగ్ రావు ఎన్నికయ్యారుకోశాధికారిగా జిలకర సాయి ప్రసాద్ సహాయ కోశాధికారిగా తమ్మ రాశి గంగాధర్ బాధ్యతలు చేపట్టారురచయితగా టీకే శ్రీనివాస్ కుళాయిల కమిటీ అధ్యక్షుడిగా రాజు ఉపాధ్యక్షుడిగా ముజాహిద్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారువీరితో పాటు మరికొందరిని కమిటీ సభ్యులుగా నియమించారునూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు అభినందనలు తెలియజేశారు

# ముధోల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అంకితం.. బాసర ఆలయం మరియు రహదారుల నిర్మాణానికి భారీ నిధులు

నిర్మల్ ఏప్రిల్ 7 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):... ముధోల్ నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్పష్టం చేశారు. బాసర సరస్వతి క్షేత్ర అభివృద్ధికి ఒకేసారి 225 కోట్ల రూపాయల భారీ నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యేను మంగళవారం భైంసాలోని ఆయన నివాసంలో ఆలయ అర్చకులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. శాసనసభలో పలుమార్లు ఆలయ సమస్యలపై గళమెత్తడం వల్లనే నిధులు సాకారమయ్యాయని అర్చకులు పేర్కొన్నారు. నిన్ననే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కుబీర్ మండలంలోని మాలేగాం గ్రామంలో భైంసా నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రహదారి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ప్రజల రవాణా ఇబ్బందులను తీర్చేందుకు దశలవారీగా అన్ని గ్రామీణ రోడ్లను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే కుంటాల మండలంలోని వెంకూర్ గ్రామంలో నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించడంతో పాటు ఓలా గ్రామంలో కొత్త పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అదే గ్రామంలోని స్థానిక తాగునీటి సమస్యను పరిష్కరిస్తూ కొత్త కుళాయి నీటి సరఫరాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొందరు సర్పంచుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రోటోకాల్ పాటించాలని ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేల వద్ద ప్రొసీడింగ్స్ తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రయోజనాల కోసం తాను ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రులను కలుస్తున్నానని తన ప్రతిష్టకు భంగం కలిగించాలని చూస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ముధోల్ సమగ్ర విద్యాభివృద్ధికి మరో 200 కోట్లతో పాఠశాల నిర్మిస్తున్నామని అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు వివిధ గ్రామాల ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.



# భైంసాలో రేపు జిల్లా పోలీస్ అధికారిణి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ




నిర్మల్ ఏప్రిల్ 7 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):...నిర్మల్ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ అధికారిణి డాక్టర్ జానకి షర్మిల బుధవారం భైంసాలో అందుబాటులో ఉండనున్నారు. ఏప్రిల్ 8వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు భైంసాలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరిస్తారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే బాధితులు తమ సమస్యలను పోలీస్ అధికారిణి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందవచ్చని సమాచారం అందించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భైంసా ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా పోలీస్ విభాగం ప్రకటన విడుదల చేసింది.

# నిర్మల్ పట్టణ అభివృద్ధి ప్రజా సేవా కార్యక్రమాల్లో మున్సిపల్ పాలకవర్గం చురుకైన పాత్ర

నిర్మల్ ఏప్రిల్ 7 ( నిర్మల్ జిల్లా, ప్రతినిధి, నిజం చెపుతాం):...నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పట్టణంలోని పలు అభివృద్ధి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సోమవార్ పేటలోని చందమాంకాళి అమ్మవారి నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రాంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వృత్తి నైపుణ్య శిక్షణ ముగింపు సభకు హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. స్వయం ఉపాధి కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం యువత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.మరో కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రోగులకు సేవ చేసే నర్సింగ్ వృత్తి ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని కొనియాడారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన సమాజం కోసం నర్సింగ్ విద్యార్థులు ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు కళాశాల ప్రధానాచార్యులు పాల్గొన్నారు. అదేవిధంగా బాసర పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిసి పట్టణ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ అన్ని కార్యక్రమాల్లో కౌన్సిలర్లు ఫెరోజ్, ఎస్పీ రాజు, రాఘవేంద్ర చారి, విట్టల్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పిప్పిరి సభ గ్రాండ్ సక్సెస్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్

ఇచ్చోడ ఏప్రిల్ 06,(నిజం చెపుతాం) ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలంలో పిప్పిరి వద్ద సోమవారం నిర్వహించిన బహిరంగ సభ అపూర్వ విజయం సాధించడం పట్ల ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క వారితో పాటు సభలో పాల్గొన్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి, జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు కి, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు పి .సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ పిప్పిరి సభను విజయవంతం చేసినందుకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి, ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ కి,బోత్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ కి, ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి కి,ఆదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు భారీగా తరలివచ్చిన ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పిప్పిరి సభ వేదికగా ముఖ్యమంత్రి ఆదిలాబాద్ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చారని నరేష్ జాదవ్ గారు పేర్కొన్నారు. జిల్లాకు యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారని ఇది విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తుందని అన్నారు.బోథ్ నియోజకవర్గ వరప్రదాయని కుప్టి ప్రాజెక్ట్ పనులు, అలాగే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట జిల్లా రైతాంగానికి కొండంత అండ అని తెలిపారు.జూన్ 2 లోపు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభించేలా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆదిలాబాద్ - ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, స్థానిక బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సహజ వనరులు పుష్కలంగా ఉన్న ఆదిలాబాద్‌ను జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని , పర్యాటక రంగంలో జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలుపుతామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారని వివరించారు. పిప్పిరి సభ ను కవర్ చేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు డాక్టర్ నరేష్ జాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిపిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ గండ్రత్ సుజాత , మాజీ డిసిసి సాజిద్ ఖాన్ , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ,ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ , గిమ్మ దీపక్ గారు, జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి గారు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ ,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు బండి దేవదాస్ చారి గారు, మల్యాల కరుణాకర్ గారు,గౌలి సంజీవ్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ!!

జన్నారం,ఏప్రిల్ 07,(నిజం చెపుతాం న్యూస్)

జన్నారం మండలంలోని పొనకల్ పట్టణ ప్రాంతంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని పూర్ణచంద్రరావు (పీసీఆర్) ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మజ్జిగ పంపిణీ చేపట్టింది.ప్రతి మంగళవారం ఇక్కడ నిర్వహించే వారసంతకు మండలం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారు.ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో,సంతకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ..ఎండల తీవ్రత దృష్ట్యా సామాన్య ప్రజలకు,కూలీలకు మరియు సంతకు వచ్చే వారికి కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ప్రతి మంగళవారం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో అప్పాల జలపతి,నోముల రాజ్ కుమార్,చింతల సతీష్,ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.ఎండలో అల్లాడిపోతున్న తమకు మజ్జిగ పంపిణీ చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# సిఎమ్ పిప్రి పర్యటనలో అభివృద్ధి ప్రస్తావనే లేదు

**మాజి జెడ్ పి టి సి గడ్డం బీమ్ రెడ్డి**



నేరడిగొండ, ఏప్రిల్ 7 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బోత్ నియోజకవర్గం పిప్పిరి గ్రామ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి బోత్ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి వరాల వర్షం కురిపిస్తారని కలగంటే ఆ కల సభతో కలగానే మిగిలిపోయింది కనీసం ఎమ్మెల్యే ప్రస్తావించిన పలు అంశాలలో కొన్నిటి పరిష్కారానికి అయినా సరైన స్పష్టత ఇవ్వలేకపోయారు ఇందిర జల ప్రభ, గిరి వికాస కార్యక్రమానికి నిధుల పెంపుదల సంగతి దేవుడెరుగు ఉన్న కార్యక్రమ కొనసాగింపు జరగడం లేదు దీనిమీద స్పష్టత ఇవ్వలేదు గిరిజన జిల్లా అని ఈ జిల్లా మీద తనకు అమిత ప్రేమ అని కపట ప్రేమ చూపి గిరిజాల అభివృద్ధి కోసం నిధులు పెంపు చేయలేదు బూత్ నియోజకవర్గ సహ్యాద్రి పర్వతాల సప్త జలపాతాలు నెలకొన్న ప్రాంతం వాటికి రవాణా సౌకర్యం ఇతర వసతులు కల్పిస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చిందే ఆస్కారం ఉంటుంది ఈ విషయాలను ఎమ్మెల్యే ప్రస్తావించినప్పటికీ ముఖ్యమంత్రి నామమాత్రంగా నైనా ఉసేత్తలేదు రాష్ట్రంలోని ఎత్తైన జలపాతం కుంటాల ఉండి దాని అభివృద్ధి గురించి ప్రస్తావించకపోవడం ఇది సీఎం రాజనీతి ప్రసిద్ధిగాంచిన పురాతన సిరి చల్మా బరంపూర్ దేవాలయాలు ఉన్నప్పటికీ వాటి అభివృద్ధి ప్రస్తావని చేయలేదు బోత్ నియోజకవర్గానికి వచ్చి ఇక్కడి దేవాలయాల అభివృద్ధిని విస్మరించి గూడెం గుట్ట మంచిరాల దేవాలయ అభివృద్ధికి నిధుల జల్లు కురిపించారు ఇది వారికి బోత్ నియోజకవర్గంలో పై ఉన్న ప్రేమ ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న బోత్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంపై సాంకేతిక అంశాలను చెప్పి చాలా చాణక్యంగా విషయాన్ని విస్మరించారు రైతాంగం కలగన్న మార్క్ ఫీడ్ ద్వారా మక్కలు మరియు జొన్నల కొనుగోలు గురించి అనౌన్స్ చేస్తారనుకుంటే ఆ విషయం గురించి మాట్లాడలేదు ఇది రైతులకు నిరాశ కలిగించే చర్య ప్రాజెక్టుల సంగతి దేవుడేరుగు ఉన్న ప్రాజెక్టుల పునరుద్ధరణకు నిధులు ఇస్తారు అనుకుంటే నీటి మీద రాతలే మిగిల్చారు కొస మెరుపు ఏమిటంటే అప్పులు ఎక్కువైనాయి అవస్థలు ఎక్కువైనాయి అని చెప్పకనే చెప్పి సభ ముగించి చప్పట్లు కొట్టించుకొని బోత్ నియోజకవర్గాన్ని మరచి వెళ్లారు.

# ముక్రా కే గ్రామ పంచాయతీ సర్పంచ్ గైక్వాడ్ జైపాల్ ను శాలువాతో సన్మానించిన గ్రామస్థులు

ఇచ్చోడా, ఏప్రిల్ 7 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని ముక్రా కే గ్రామ పంచాయతీ సర్పంచ్ గైక్వాడ్ జైపాల్ నిన్న పిప్పిరి గ్రామంలో జరిగిన ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ల చేతుల మీదుగా ఐ.ఎస్.ఓ. సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ముక్రా కే గ్రామ ప్రజలు... సర్పంచ్ గైక్వాడ్ జైపాల్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మా గ్రామానికి ఐ.ఎస్. ఓ. సర్టిఫికెట్ రావడం ఎంతో ఆనందం గా ఉంది అని...ఇది గ్రామస్తులందరి సమష్టి కృషి అని... ఈ సర్టిఫికెట్ ను మా గ్రామానికి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యావాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలాజీ,వార్డు సభ్యులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.



# శ్రీ విఠల్ రుక్మిణి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చోడా, ఏప్రిల్ 7 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)దేవుళ్ళ కార్యక్రమానికి కచ్చితంగా హాజరవుతావిటలేశ్వరుని రూపమే వెంకటేశ్వర స్వామితలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో మహార్ సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విఠల్ రుక్మిణి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కార్యక్రమం ఏదైనా ప్రజలందరూ కలిసికట్టుగా చేసుకోవాలన్నారు. విఠల్ రుక్మిణి ల ఆశీర్వాదం గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. విటలేశ్వరుని రూపంలో సాక్షాత్తు వేంకటేశ్వర స్వామి పండరిపూర్ లో దర్శనమిస్తారని చెప్పిన జగన్నాథుడి మాటను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి ఇంటికి తాను పెద్దకొడుకుగా పని చేస్తా..





**వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 07 (నిజం చెపుతాం)వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి తాను పెద్దకొడుకుగా పని చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని చెప్పారు వనపర్తి శాసనసభ్య తూడి మేఘారెడ్డి.వనపర్తి పట్టణంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశాలకు ఆయనా హాజరయ్యారూ.ఈ సందర్భంగా లబ్ధిదారులకు తన తరఫున పుట్టింటి కానుకగా నూతన వస్త్రాలను అందించి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారూ. 20వ వార్డుకు చెందిన ఏర్పుల శాంతమ్మ గురువయ్య.రామేశ్వరమ్మ బాలస్వామి.15 వ వార్డు కు చెందిన అలివేల నరేందర్.33 వ వార్డుకు చెందిన నస్రీన్ బేగం అబ్దుల్ రెహమాన్ గార్ల కుటుంబాలకు ఆయన నూతన వస్త్రాలను అందించారు.తమ సొంత ఇంటి కల నెరవేరుతుందో లేదో అని భయపడిన తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి తమ సొంత ఇంటి కల నెరవేర్చినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్నో రాజ్యాలు మారాయి రాజకీయ నాయకులు మారారు గాని ఒక ఇల్లు కట్టించలేదనీ కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు చేయూతనిస్తూ సొంత ఇంటిని ఏర్పాటు చేస్తుందని వారు చెప్పారు.ఈ సందర్భంగా సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, పట్టణ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలకు విలువ లేదు చేసిన పనిని గుర్తించే యోగ్యత లేదు



**వాకిటి శ్రీధర్ బారాస**

**వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 07 (నిజం చెపుతాం)పెద్దమందడి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి తరపున విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ సాగునీటి అంశంపై మా పాలనలో ముందు చూపుతో అందరి అవసరాల కోసం ఏదుల రిజర్వాయర్ ను నిర్మాణం చేపట్టి తుది దశ లో ప్రజలకు అందించే మా సమయంలో కొత్త ప్రభుత్వం రావడం మా ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని పక్కనే ఉన్న గొల్లపల్లి చిర్కపల్లి ప్రతిపాదనలు చేయడం దానికి అక్కడ ఉన్న రైతులు అభ్యంతరాలు తెలుపుతూ అఖిలపక్ష పోరాట సమితి సమక్షంలో గత 99 రోజుల నుంచి నిరసన దీక్షలను చేస్తుంటే కనీసం ప్రభుత్వంలో ఉన్న పాలకులు, అధికారులు కూడ పెడచెవిన పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లి బొల్లి మాటలు చెబుతూ అనుమతులు ఇచ్చామంటూ అబద్దాలు చెప్తున్న వారికి ఈ వేదిక నుండి హెచ్చరిస్తూ గతంలో ఏదుల రిజర్వాయర్ నుండి ప్రక్కనే ఉండే పది చెరువులకు నీళ్లు స్టోరేజ్ చేసుకోవటానికి ప్రయత్నాలు కొనసాగించామే తప్ప ప్రజలను మోసం చేసి రెండున్నర సంవత్సరాల నుండి అన్ని అబద్ధాలు చెబుతూ కనీసం తన సొంత మండల కేంద్రానికి రోడ్డు వెయ్యని ఎమ్మెల్యేను ఎవరు క్షమించారని తెలిపారు. వనపర్తి పట్టణంలో రోడ్డు వెడల్పుకు నోచుకోని మీ అసమర్థతనానికి నిదర్శనం అని ఆయన ఎద్దేవ చేశారు. గతంలో ఇదే ప్రాంతంలో రైతులు రిజర్వాయర్ కోసం పొలాలను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న ఇక్కడ రైతులను మరల ఇబ్బందులు పెడుతూ గతంలో కోల్పోయిన మండల పరిధిలోని మరోరిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోవడం బాధాకరం అక్కడి రైతులు గతంలో నిర్మించిన ప్రాజెక్టు ద్వారానే పుష్కలంగా సాగునీరు తాగునీరు ఉంటుంది మా భవిష్యత్తు మాకుబాగుంటుంది అనుకునే సమయంలోనే రైతులను పొట్ట కొట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం పూనుకోవడం హేమమైన చర్యగా భావిస్తూ ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రజల కోసం కాదు పార్టీ ముఖ్య నాయకుల కోసం కమీషన్ల కోసం నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును నిలిపివేస్తూ ప్రజలకు సహకరించాలని వారు కోరారు.9వ తేదీన మాజీ మంత్రి తేనేటి హరీష్ రావు కి పెద్ద ఎత్తున రైతులు స్వాగతం పలుకుతూ రైతులకు మద్దతు ఇచ్చే కార్యక్రమంలో రైతన్నలు అందరూ సహకరించి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.పి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఈ ప్రాంతానికి నీళ్లు తేవడానికి ఎందరో మాట్లాడారు తప్ప కేవలం నిరంజన్ రెడ్డి వల్లనే సాధ్యమైందని రైతుల కోసం అనేక కార్యక్రమాలను అడగకుండానే అమలు చేసిన ఘనత కెసిఆర్ కు ఉంటుందని ఆయన కొనియాడారు. ప్రస్తుతం కష్టకాలంలో ఉన్న గొల్లపల్లి, చీర్కపల్లి రైతుల కోసం మేము స్వచ్ఛందంగా వారికి సంఘీభావం భావం తెలుపుట కోసం ప్రతి గ్రామంలో నుండి భారీ ఎత్తున తరలి రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎక్కడ రైతులకు సమస్యలు వచ్చిన పార్టీ తరపున వారికి అండదండలుగా ఉంటూ పార్టీ పెద్దల ఆదేశాల మేరకు పనిచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి రఘుపతి రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్, కుమార్ యాదవ్, నాగేంద్ర యాదవ్, జగన్మోహన్ రెడ్డి, ఎం వెంకట్ రెడ్డి, సుంచరమౌని రాములు, గ్రామ అధ్యక్షుడు సేనాపతి, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసిన రైతులు

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్07,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్ గల భూమిని పోలీస్ బెటాలియన్కు కేటాయిస్తున్నారని బాధిత రైతులు,సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి తో కలిసి హైదరాబాద్ లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిలివేరు అంజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి శీను,బిఆర్ఎస్ నాయకులు చిలువేరు కిష్టయ్య,చిలివేరు అంజయ్య,మెగావత్ నరసింహ,బానోతు బాలకిషన్,రైతులు చిలువేరు నరసింహ,తదితరులు,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బంకల అజయ్..

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 07 (నిజం చెపుతాం)ఏదుల మండలం చీర్కపల్లి గ్రామానికి చెందిన బి.ఎస్.పి నాయకుడు బంకల అజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న సందర్భంగా ఆకర్షితుడై పార్టీలో చేరడం జరిగింది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడతానని పార్టీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని బంకల అజయ్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిర్కపల్లి సర్పంచ్ పగడాల రవి, మండల్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి, కేశంపేట సర్పంచ్ సురేష్ గౌడ్, వాడాల పర్వతాలు, జమ్మి మల్లేష్, పరుష రాములు, వెంకటస్వామి పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 07 (నిజం చెపుతాం)మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరుపేదల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడుతుందన్నారు.ఒక్కో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు చెల్లించి వారి సొంతింటి కల నెరవేరుస్తుందని దాంతో ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులు పడిన నిరుపేదలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత గూడు ఏర్పాటు చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.అలాగే రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ నిరుపేదల ఆకలి తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు.ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 178 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబా రక్ లబ్ధిదారులకు ఆయన ఒక లక్ష 16 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అధికారు లు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. వనపర్తి పట్టిన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు పర్యటన విజయవంతం చేయాలి..

**డి.నాగరాజు ఉమ్మడి గోపాల్ పేట్ మండలం సోషల్ మీడియా ఇంచార్జ్**

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 07 (నిజం చెపుతాం)మాజీ మంత్రి హరీష్ రావు ఈనెల 9వ తారీఖున గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష పోరాటనికి సంఘీభావం తెలపడానికి వస్తున్నారు కావున రైతులు ప్రజలు యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని వచ్చి సభను విజయవంతం చేయాలని ఉమ్మడి గోపాల్పేట్ సోషల్ మీడియా కన్వీనర్ గోపాల్పేట నాగరాజు పిలుపునిచ్చారు.


# గొలుసుకట్టు కాలువల ద్వారా వర్టూరు చెరువును నింపి సాగునీరు అందించాలి: సిపిఐ డిమాండ్



మోటకొండూరు:ఏప్రిల్ 07(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని,వర్టూరు గ్రామ చెరువులను గొలుసుకట్టు కాలువల ద్వారా నింపి రైతులకు సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. ఈరోజు వర్టూరు గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు.సిపిఐ పార్టీ 100 సంవత్సరాల సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఐకే దక్కిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తూ రైతులు,గ్రామీణ ప్రజల హక్కులను హరించుతోందని విమర్శించారు. కార్మిక చట్టాలలో మార్పులు చేసి,కాంట్రాక్ట్ విధానాన్ని ప్రోత్సహిస్తూ ప్రైవేటు రంగానికి మద్దతు ఇస్తోందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారంటీల పథకాన్ని అమలు చేయకపోవడం, ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య మరియు వితంతు పెన్షన్లు,రేషన్ కార్డులు,ఉపాధి హామీ కార్మికులకు చెల్లింపులు ఆలస్యం చేయడం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు పార్టీ నిధుల సేకరణ కూడా చేపట్టాలని నిర్ణయించామని చెప్పారు.ఆలేరు నియోజకవర్గంలో తాగు, సాగునీటి కోసం సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. గంధమల మరియు బస్వాపురం రిజర్వాయర్ల సాధనలో సిపిఐ పోరాటాలే కీలకమని పేర్కొన్నారు. రామాజీపేట చెరువును నింపి,నల్లబండ నుండి కాలువల ద్వారా మేడికుంటపల్లి,రాయికుంటపల్లి,వర్టూరు మీదుగా చందెపల్లి చెరువుకు నీటిని తరలిస్తే గొలుసుకట్టు వ్యవస్థ ద్వారా వేల ఎకరాల భూమి సస్యశ్యామలంగా మారుతుందని వివరించారు.గ్రామంలో పార్టీ నిధుల సేకరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న,శాఖ కార్యదర్శి సుదగాని వెంకన్న,సహాయ కార్యదర్శి పల్లె శ్రీనివాస్,సీనియర్ నాయకులు నల్ల రాములు,కర్రె సిద్ధులు,గువ్వ సిద్ధులు,పల్లె ప్రవీణ్ కుమార్,గువ్వ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం పట్టివేత



చౌటుప్పల్,ఏప్రిల్ 07,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు చిన్నకోడూరు గ్రామంలోని కిరణా షాప్ లో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ వారు సోదరులు నిర్వహించగా మద్యం సీసాలు లభ్యమయ్యాయి. మద్యం బాటిల్లను పోలీసు వారు స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆలేరు ప్రభుత్వ ఐటీఐలో పోస్టర్ల ఆవిష్కరణ



ఆలేరు ఏప్రిల్ 7 (నిజం చెపుతాం)జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 10 నుండి 14 వరకు వాడవాడన సభలను నిర్వహించాలని పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి ఆర్.ఉదయ్,పి.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ లు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆలేరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మంగళవారం నాడు వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1970లలో ఉస్మానియా యూనివర్సిటీ లో ర్యాగింగ్ తీవ్ర స్థాయిలో ఉన్న సమయంలో జార్జి రెడ్డి విద్యార్థుల హక్కుల కోసం ధైర్యంగా ఎదురు నిలిచారని తెలిపారు.అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులను ఐక్యం చేసి,ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా పోరాటం నడిపారని గుర్తుచేశారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.)ను ఏర్పాటు చేసి,హాస్టల్ సమస్యలు మరియు విద్యార్థి హక్కుల కోసం పోరాటాలు నిర్వహించారని,విద్యార్థి సంఘ ఎన్నికల్లో విజయం సాధించారని వివరించారు.హైదరాబాద్‌లోని పేద ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.క్యూబా,వియత్నాం పోరాటాల స్ఫూర్తితో విద్యార్థుల్లో చైతన్యం నింపిన జార్జి రెడ్డి,చదువులోనూ ప్రతిభ కనబరిచి ఫిజిక్స్‌లో గోల్డ్ మెడలిస్ట్‌గా నిలిచారని చెప్పారు.1972 ఏప్రిల్ 14న ఆయనను హత్య చేసినప్పటికీ,ఆయన ఆశయాలు నేటికీ విద్యార్థి ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు షబ్బీర్, అరవింద్, వినయ్, గణేష్, సిద్ధార్థ్, వంశీకృష్ణ, తరుణ్, రాజు, మల్లేష్, శివ, కిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు.





2028 జూన్ నాటికి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలి – నేనావత్ బాలు నాయక్.

డిండి ఏప్రిల్ 07, నిజాంచెపుతాం:దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ మరియు రెవెన్యూ శాఖ, ఫారెస్ట్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ శాసన సభ్యులు సూచనలు చేస్తూ

దేవరకొండ నియోజకవర్గంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి, భూసేకరణ మరియు రైతులకు పరిహారం చెల్లింపుపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.తననియోజకవర్గంలోని పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ రంగంలో అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలిఅన్నారు.

ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ,అలాగే భూనిర్వాసితులకు తగిన పరిహారం (ఆర్ఆండ్ఆర్) సకాలంలో అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి నీరందించే ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు.పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు గ్రామాలు గుడితండా, హరిజతండా, పత్యతండా, కారోబార్‌తండా భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధి ప్రభుత్వ బాధ్యత అని, భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని పెండ్లిపాకల ప్రాజెక్టు కింద భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాహితులందరికీ పరిహారం, పునరావాసం కల్పించాలి.గాజీనగర్, శాఖవెళ్ళి, నేరేడుగొమ్ము పరిధిలో ఉన్న భూములు మిస్సింగ్ సర్వే నెంబర్ వెంటనే సర్వే చేసి టైటిల్ ఇచ్చి, ప్రభుత్వం నుండి భూ నిర్వాహితులకు నష్టపరిహారం చెల్లించాలి.ఈ కార్యక్రమంలో ఎస్ సి బద్రు నాయక్, ఎఫ్. డి ఓ రాజ్ కుమార్,ఆర్. డి ఓ రమణా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనంత ప్రతాప్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలా,అరుణ,డి ఎఫ్ ఓ సంగీత, శ్రీనివాస్, ఈ ఈ లు సత్యనారాయణ, రాములు, జాదవ్ యాదవ్, డి ఈ లు,రెవెన్యూ, ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

### మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి





సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 07,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు.లబ్ధిదారు మండల కేంద్రంలోని చిమిర్యల గ్రామానికి చెందిన దౌల శివకుమార్ కి 28,000 రూపాయలు,గోగుల ధనలక్ష్మి 32,000,చిన్ని జయమ్మ కి 52,000,కొండూరు ఎల్లయ్య కి 60,000 రూపాయలు,ఆరుట్ల కేతమ్మ 38,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.చిమిర్యాల గ్రామానికి మొత్తం లబ్ధిదారులకు 2,10,000 రెండు లక్షల పదివేల రూపాయలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కేసాని దిలీప్,దౌల నవీన్ కుమార్,ఆరుట్ల కృష్ణ,కేశాని నరేందర్,దండుగుల శ్రీనివాస్,పల్లపు వెంకటేష్,కొండూరు నవీన్ పాల్గొన్నారు.

# కితలంగిలో ఘనంగా ఇటుకల పండుగ సందడి...




అనంతగిరి నిజం చెపుతాం న్యూస్ ఏప్రిల్ 07: మన్యం గ్రామలో గిరిజనులు ప్రతి ఏటా చైత్రమాసంలో నిర్వహించే పండగ సందడిగా జరుగుతాది. అనంతగిరి మండలంలోని కోనాపురం గ్రామపంచాయతీ కితలంగి గ్రామంలో మంగళవారం గిరిజనులు అత్యంత రంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఈ ఇటుకల పండుగ వారం రోజులపాటు పండగ జరుగుతుందని,కితలంగి గ్రామ దేవతలకు సాంప్రదాయంగా పూజలు జరిపారు.కితలంగి గ్రామంలో సాంప్రదాయ ఆటలు పాటలు,ఆదివాసి దింసా నృత్యాలు,ఉత్సాహాలతో గిరిజన సాంప్రదాయంగా ఊరంతా సందడిగా మారింది.ఈ పండగతో పాడి-పంటల అభివృద్ధి చెందుతున్నని గ్రామస్తులు బాగా నమ్మకంతో పండగ చేస్తున్నామని, ధీమా వ్యక్తం చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు ఒ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు అప్పలరాజు స్వాభి,మాజీ ఉప సర్పంచ్ కిల్లో సంయుక్త,యువత శంకర్ స్వాభి, రఘు స్వాభి,రాజా స్వాభి,ఉపాధి హామీ క్షేత్ర స్థాయి సిబ్బంది భగత్ రామ్ కిల్లో,పీసా ఉపాధ్యక్షులు అప్పలస్వామి గుబ్బాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రునాయక్ భౌతిక కాయనికి నివాళ్లులు అర్పించిన శాసన సభ్యులు బాలు నాయక్





డిండి ఏప్రిల్ 07, నిజంచెపుతాం:డిండి మండలంలోని హాజ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జాల్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మ నాయక్ తండ్రి రాత్లావత్ చంద్రు నాయక్ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో చంద్రు నాయక్ గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి, బాధిత కుటుంబానికి పరామర్శించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, నాయకులు కుర్మా రెడ్డి, మాజీ జడ్పీటీసీ హరి నాయక్, సర్పంచులు బద్య నాయక్, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయం లో సమన్వయ కమిటీ ఏర్పాటు





కాకినాడ, మార్చి 7 (నిజం ప్రతినిధి); కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఎస్. మల్లిబాబు వారి ఆదేశాలుమేరకు వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం డి.ఐ.ఒ డా. కె.వి. సుబ్బ రాజు అధ్యక్షత వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పీసీపీఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 117 స్కానింగ్ సెంటర్ల పై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి నెలలో 1 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా మరియు 27 ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. జిల్లాలో చట్ట వ్యతిరేకంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమ చారము లేక నమోదు కానీ స్కానింగ్ కేంద్రాలు మరియు అర్హత లేని వైద్యులు వివరములు ఈ దిగువ టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 3365 ) మరియు వాట్సాప్ నెంబర్ 9494113365 కు తెలియ చేయవలసిందిగా కొరడమైనది. ఈ కార్యక్రమములో జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. నవీన్ చక్రవర్తి, జి.వి. రమణ హెడ్ కానిస్టేబుల్ , డా. ఎం.కీర్తి ప్రియ సి.హెచ్.సి పిఠాపురం పీడియాట్రీషన్, డి.పి.ఆర్.ఒ.నాగార్జున, ఎన్.జి.ఒలు కె.సింహాద్రి,వి.వరలక్ష్మి,హెల్త్ ఎడ్యుకేటర్లు విజయ లక్ష్మి,రాంబాబు, ఎల్.శృతి మోనిటరింగ్ కాన్సల్ టెంట్ మరియు ఇతర సిబ్బంది ఇతర పాల్గొన్నారు.

# నిర్దిష్టంగా సర్వే నిర్వహించి రెవిన్యూ సర్వేలో ఉన్నదా పారెస్ట్ ఏరియాలో ఉన్నదా తెల్పాలి





### అనంతగిరి జడ్పీటీసీ గంగరాజు

అనంతగిరి నిజం చెపుతాం న్యూస్ ఏప్రిల్ 7:అనంతగిరి మండలం గరుగుబిల్లి పంచాయితీ సింగవరం గ్రామ పరిధిలో గల సింగవరం రెవిన్యూ సర్వేనెంబర్ 22లో గల 942 ఎకరాల భూమిని జాయింట్ సర్వే నిమిత్తం రెవిన్యూ డిపార్ట్మెంట్ మండల సర్వేయర్ రమేష్,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి ఫారెస్ట్ అధికారి పాపరావు వారి సిబ్బందితో జాయింట్ సర్వే నిర్వహించారు జాయింట్ సర్వేలో పాల్గొన్న అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ సంవత్సరాలపాటు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మధ్య నలుగుతున్న సమస్య నేటికీ పరిష్కారం కావడం లేదు రెండు డిపార్ట్మెంట్ల అధికారులు ఇప్పటికైనా నిర్దిష్టంగా సర్వే నిర్వహించి రెవెన్యూ సర్వేలో ఉన్నదా ఫారెస్ట్ ఏరియాలో ఉన్నదా తెలిసి గిరిజనులకు సాగు హక్కు పట్టలు ఇవ్వాలని అధికారులకు కోరడం జరిగింది ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ భూములపై రాకుండా అడ్డుకోవడంతో స్థానికంగా ఉన్న గిరిజనులు పొట్ట చేత పట్టుకుని గుంటూరు నెల్లూరు కృష్ణ కొవ్వూరు ఇలాంటి ప్రాంతాలకు వలసలు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది గిరిజనులకు భూమిపై హక్కు కల్పించి పట్టాలు ఇచ్చినట్లయితే జీడి తోటలు, మామిడి తోటలు వేసి ఆదాయ వనరులను పొందుతారు అధికారుల నిర్లక్ష్యం కారణంతోనే గిరిజనులకు అన్యాయం జరుగుతుంది ప్రభుత్వా రికార్డులలో 942 ఎకరాలు ప్రభుత్వ భూమిగా చూపిస్తుండడంతో రిటైర్మెంట్ పొందిన మాజీ సైనికులకు చూపిస్తున్నారు దీని వలన ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది ఇప్పటికైనా నిర్ధారణ చేసి గిరిజనులకు పట్టాలు ఇచ్చి మాజీ సైనికులకు కేటాయించిన భూములు కూడా వారికున్న హక్కు ప్రకారంగా ఇవ్వడానికి ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారుల పర్యవేక్షణలో జరగకుండా మండల స్థాయి అధికారులకు సర్వే చేయించి పూర్తిస్థాయిలో తేల్చకుండా నత్తనడకన కొనసాగిస్తున్నారు అధికారులు పూర్తి నిర్ణయం తీసుకొని ఇటు ప్రజలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కిలాయి తవ్వి నాయుడు గరుగుబల్లి మాజీ సర్పంచ్ సింహాచలం సిపిఎం నాయకులు జేష్ఠ వెంకటరమణ టిడిపి మండల అధ్యక్షులు సోవేరి సుబ్బారావు కార్యదర్శి గాలి నరసింహమూర్తి జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి టిడిపి మండల అధ్యక్షుడు మండల ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు,మహేష్ గిరిజన సంఘం నాయకులు నారాజు సురేష్ బాబు పాంగి రాము డిసరి లక్ష్మణరావురేవెన్యూ అధికారులు వి. ఆర్. ఒ కోటిబాబు, సర్వేయర్ వసంత, వి. ఆర్. ఎ. పవిత్ర ఫారెస్ట్ డిఫార్ట్మేంట్ అదికారులు జెగదిష్, స్వామినాయుడు గిరిజనులు పాల్గొన్నారు

# ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం ఎమర్జెన్సీ అలర్ట్

ఈ రాత్రి తాము చేయబోయే దాడులతో ఓ నాగరికత ముగిసిపోతుందని, ఈ రాత్రి ప్రపంచ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక జారీ చేయడం పట్ల భారత కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లో నివసిస్తున్న భారత పౌరుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర హెచ్చరికలను జారీ చేసింది. రాబోయే 48 గంటల పాటు భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడే ఇళ్లకు పరిమితం కావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్‌లైన్ సమీపిస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ హెచ్చరికలను భారతీయులందరూ తక్షణం పాటించాలని ప్రభుత్వం కోరింది.రాయబార కార్యాలయం జారీ చేసిన సలహాలో పలు కీలకమైన సూచనలు ఉన్నాయి. “తదుపరి 48 గంటల పాటు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండండి. అనవసరంగా బయటకు రావద్దు. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సైనిక స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి సున్నితమైన ప్రాంతాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారు పై అంతస్తుల్లో ఉండవద్దు” అని స్పష్టం చేసింది. అత్యవసరంగా రహదారి ప్రయాణాలు చేయాల్సి వస్తే, తప్పనిసరిగా రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించింది.

# బీసీల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం ఆపాలి

**--- సంక్షేమంపై చిత్తశుద్ధి చూపాలి**

**లేకుంటే బీసీల పోరుబాట తప్పదు: పొలాస నరేందర్**



వేములవాడ ఏప్రిల్ 7 ( నిజంచెపుతాం )జనగణనలో బీసీ కుటుంబాలకు ప్రత్యేక కాలమ్ ఇవ్వాలి --- చట్టసభల్లో బీసీ బిల్లుల ఆమోదం తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన జరగాలిబీసీలు రాష్ట్ర, దేశ జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు బీసీల సంక్షేమం, హక్కులు, ఆత్మగౌరవం పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ పొలాస నరేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ముందుకు రావాలని, లేకపోతే బీసీ సమాజం పోరాట పంథాను ఎంచుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. జనగణనలో బీసీ కుటుంబాల లెక్కింపు తప్పనిసరి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న డిజిటల్ జనగణనకు సంబంధించిన 33 ప్రశ్నల గెజిట్ విడుదల చేసినప్పటికీ, అందులో ఓబీసీ / బీసీ కుటుంబాల లెక్కింపుకు ప్రత్యేక కాలమ్ లేకపోవడం తీవ్ర అన్యాయం అని పొలాస నరేందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ, "రిజర్వేషన్లు, ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలు అన్నీ జనాభా ఆధారంగానే ఉండాలి. కోర్టులు కూడా కులాల వారీగా డేటా ఉండాలని స్పష్టం చేస్తున్నాయి. అలాంటప్పుడు జనగణనలో బీసీలకు స్థానం లేకపోవడం అన్యాయం మాత్రమే కాదు, ఉద్దేశపూర్వక వివక్ష" అని మండిపడ్డారు. ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్రంలో ప్రారంభమయ్యే జనగణనలో 34వ కాలమ్ చేర్చి బీసీ కుటుంబాలను లెక్కించాలని, తద్వారా బీసీల అసలు సంఖ్యను అధికారికంగా తేల్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

# విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపు



వేములవాడ ఏప్రిల్ 7 ( నిజంచెపుతాం )ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఎం శ్రీ ఎంపీపీ ఎస్ చందుర్తి పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థులలో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని సిరిసిల్ల నర్సింగ్ కాలేజీ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం యొక్కప్రాముఖ్యతను వివరించడమే కాకుండా, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ జీవితంలో పాటించాల్సిన ముఖ్యమైన నియమాలను స్పష్టంగా తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, శుభ్రమైన నీరు త్రాగడం, శుభ్రమైన పరిసరాలను కలిగి ఉండడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఆరోగ్యకరమైన ఆహారం మరియు జంక్ ఫుడ్ మధ్య ఉన్న తేడాలను వివరిస్తూ, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పిల్లలు రోజూ తినాల్సిన పోషకాహార పదార్థాలు, తినకూడని హానికరమైన ఆహారాల గురించి ఉదాహరణలతో చెప్పడం జరిగింది. అలాగే మంచి అలవాట్లు -- చెడు అలవాట్లు మధ్య తేడాలను వివరిస్తూ, ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లను దూరం పెట్టాలని సూచించారు. జ్వరం, దగ్గు, జలుబు, విరోచనాలు వంటి సాధారణ వ్యాధులు ఎలా వస్తాయి, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను కూడా సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. బ్యాక్టీరియా మరియు వైరస్‌ల వల్ల వ్యాపించే రోగాలపై అవగాహన కల్పించి, వాటి నివారణలో పరిశుభ్రత ఎంత ముఖ్యమో తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లు, చార్ట్‌లు మరియు పేపర్ ప్రజెంట్‌ల ద్వారా విద్యార్థులకు విషయాలను స్పష్టంగా చూపించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగి, ఆసక్తిగా కార్యక్రమాన్ని ఆస్వాదించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొనగా, ఇన్చార్జి స్వరూప గారు సమర్థంగా పర్యవేక్షించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చందుర్తి మండల మెడికల్ ఆఫీసర్ వేణుమాధవ్ గారు మాట్లాడుతూ, విద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండాలంటే ఆరోగ్య

# తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేసుకుందాం

**కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి**




వేములవాడ ఏప్రిల్ 7 ( నిజంచెపుతాం తేదీ-7-4-2026 మంగళవారం మధ్యాహ్నం 2-00గంటలకు తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరం ఝఖీ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగు ఈ నెల 18వ తేదీన వేదిక మర్రికృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ తార్నాక హైదరాబాద్ నందు శనివారం ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు రాష్ట్ర సదస్సు నిర్వహించబడును భోజన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 2-00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తెలంగాణ రాష్ట్రంలోని33 జిల్లాలోని ఉద్యమకారులు కళాకారులు కవులు సాహితీవేత్తలు గాయకులు రచయితలు మహిళ ఉద్యమ కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాను అలాగే ఉప్పెనై ఎగిసిపడే సముద్రపు కెరటముల ఉద్యమ వీరుడా కళాకారుల వీరవంతల్లారా రా కదిలి రా మన హక్కుల కొరకై నినాదించుటకు పిలుస్తుంది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం 33 జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు కోఆర్డినేటర్లు మండల అధ్యక్షులు గ్రామస్థాయి అధ్యక్షులు కన్వీనర్లు పూర్తి బాధ్యతలు తీసుకొని ఈనెల 18న దగా పడ్డ మన బ్రతుకుల కోసం దండు కట్టి కదలిరండి అని ఉద్యమ కారులు కళాకారులు రాష్ట్ర సదస్సులో పాల్గొనే విధంగా కృషి చేయగలరని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# నేను సైతం'తో కాలనీల్లో భద్రత కట్టుదిట్టం





**టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్, ఏప్రిల్ 07, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శభరిష్ పి., ఐపీఎస్ ఆదేశాల మేరకు టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో "నేను సైతం" కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని 14వ వార్డు పరిధిలోని రామచంద్రపురం-2 ప్రాంతానికి చెందిన కొణతం మధుసూదన్ రెడ్డి ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టడమే కాకుండా నేరస్తులను వేగంగా గుర్తించడం సాధ్యమవుతుందని తెలిపారు. కాలనీల్లో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ప్రజల భద్రతకు సహకరించిన మధుసూదన్ రెడ్డి గారిని ఈ సందర్భంగా టౌన్ సీఐ శాలువాతో సన్మానించారు.

# వేములవాడ పట్టణంలోనీ తిప్పాపూర్ గోశాలలో రైతులకు కోడెల పంపిణీ



వేములవాడ ఏప్రిల్ 7 ( నిజంచెపుతాం )ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి రైతులకు కోడెలను అందేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూరాజన్న కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.. దేశంలో ఎక్కడ లేని విధంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సన్నిధిలో స్వామివారికి కోడెమొక్కు చెల్లించే సంస్కృతి ఉంది..అనేకమంది భక్తులు తమ కోరిన కోర్కెలు నెరవేరిన తర్వాత స్వామివారికి కోడెలను సమర్పిస్తారు.కోడెలను రైతులు తీసుకొని వారి వ్యవసాయ కార్యాలపాల్లో ఉపయోగిస్తారు..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు ఉచిత కోడెలను పంపిణీ చేస్తున్నాం..జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ దేవదాయశాఖ అధికారుల సమన్వయంతో రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నాం.. రైతుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరించి పంపిణీ ప్రక్రియ చేపడుతున్నాం.రాజన్న ప్రసాదంగా స్వీకరించిన కోడెలను రైతులు వ్యవసాయ పనులకు ఉపయోగిస్తూ వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలి. రైతులు తీసుకున్న కోడెలను అధికారులు అప్పుడప్పుడు తనిఖీ చేసి వాటి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్నారు...రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

కోడెల సంరక్షణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో గోషాలలో షెడ్డు నిర్మాణం, సీసీ వంటి అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నాం..త్వరలోనే 40 ఎకరాల్లో అధునాతన గోశాల నిర్మాణం చేపడతాం.

# సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025-26



మిడ్జిల్ ఏప్రిల్ 7, (నిజం చెపుతాం)బిమిడ్జిల్ మండల కేంద్రంలో మంగళవారం క్రికెట్ మైదాన ప్రాంగణంలో జడ్చర్ల నియోజకవర్గ సంసద్ ఖేల్ కోఆర్డినేటర్లు రాజేశ్వర్,పల్లె తిరుపతి మాట్లాడుతూ మీడియా మిత్రులకు, క్రీడాకారులకు తెలియజేస్తూ ..సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025-26 అనేది యువతలో క్రీడా స్ఫూర్తిని, క్రమశిక్షణను పెంపొందించే లక్ష్యంతో భారత పార్లమెంట్ సభ్యురాలు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద గ్రామీణ/పట్టణ క్రీడా సంబరం అని అన్నారు.'ఫిట్ ఇండియా' మరియు 'ఫిట్ యువ ఫర్ విక్షిత్ భారత్' ప్రచారాల కింద, క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం కోసం అని వారు అన్నారు. అందులో భాగంగానే మన మిడ్జిల్ మండల కేంద్రంలో 9వ తారీకు నుంచి ఈ యొక్కక్రీడలుప్రారంభంకాబోతున్నాయి .క్రీడాకారులు సమయపాలన పాటించి, ఒక క్రమశిక్షణతో ముందుకు సాగాలని, మన మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు.పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) మన నియోజకవర్గాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది ఒక వేదికగా దోహదపడుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, యువతలో జట్టుకృషిని పెంపొందించడం ప్రధాన లక్ష్యం అని అన్నారు. క్రికెట్, ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడలు నిర్వహించబడతాయి అని ఆయన అన్నారు.ఈ పోటీలు కేవలం గెలుపోటములకు పరిమితం కాకుండా, క్రమశిక్షణ కలిగిన యువతను తయారు చేయడం ద్వారా దేశ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, జంగయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బాటసారులకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

**తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ ఉపాధ్యక్షులు గౌరీ శంకర్**



మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 07 (నిజం చెపుతాం) బాటసారుల ప్రజల ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీశంకర్ అన్నారు మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ ముందు శ్రీ వాసవి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ మాట్లాడుతూ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రంలో త్రాగునీరు తో పాటు చల్లని మజ్జిగను కూడా ఏర్పాటు చేశామని , దాతలు తమకు ఏదైనా ప్రత్యేక రోజును తెలియజేసి రూ 1016 లు ఇస్తే ఆ రోజు వారి పేర్లు బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందని, ఈ వైశాఖమాసంలో త్రాగునీరు మజ్జిగ వితరణ కూడా ఎంతో ఫలితాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగేశ్వరరావు , బోనగిరి శంకర్ ,నాల్ల కృష్ణమూర్తి, దారం కుమారస్వామి, వాసవి క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరాలి

**కలెక్టర్ స్నేహ శబరీష్**



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 07(నిజం న్యూస్ )జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి పరిశ్రమల పెట్టుబడుల ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆమె ఈ విషయాన్ని స్పష్టం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, టీ ప్రైడ్ పథకం, తెలంగాణ ఐపాస్ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.జిల్లాలో టీజీపాస్ చట్టం కింద వివిధ శాఖల అనుమతుల కోసం 30 యూనిట్లు రూ.36.90 కోట్ల పెట్టుబడితో దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. వీటిలో ఇప్పటికే 64 అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.టీ ప్రైడ్ పథకం కింద 2025 నవంబర్ 1 నుండి 2026 ఏప్రిల్ 7 వరకు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వాహనాల మంజూరు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో ఎస్టీ వర్గానికి 42 యూనిట్లకు రూ.1.34 కోట్ల సబ్సిడీ, ఎస్సీ వర్గానికి 1 యూనిట్‌కు రూ.1.36 లక్షల సబ్సిడీ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మొత్తం 43 పరిశ్రమలకు పెట్టుబడి రాయితీలకు కమిటీ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు.ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువత కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. దీనికి సంబంధిత శాఖల అధికారులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నారం వైన్ షాప్ పరిధిలో సిటింగ్ లో కనీస సౌకర్యాలు లేవు

పర్వతగిరి నిజం న్యూస్ మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామం లో వైన్స్ పక్కన గల సిటింగ్ ప్రదేశం లో మందు బాబులకు కనీస సౌకర్యాలు లేవు మందు బాబులు మందు తీసుకున్నాక మందులో కలుపుకోవడానికి వాటర్ ట్యాంకు పెట్టారు కానీ అందులో వాటర్ ఉండవు ఆ కూర్చునే ప్రదేశం అంత శుభ్రంగా ఉంచారు కనీసం వారికీ ఆ సిటింగ్ ప్రదేశం లో ఫ్యాండ్లు కూడా లేవు ఇప్పుడు సమ్మర్ కాబట్టి ఆ రేకుల ఆగడుకు మందు బాబులు చాలా ఇబ్బంది పడుతున్నారు కనీసం వాష్ రూమ్ వెళ్ళడానికి టాయిలెట్స్ కూడా లేవు ప్రభుత్వానికి ఎక్కువ సంఖ్యలో ఎక్సైంజ్ శాఖ తరుపున ఎక్కువ ఆదాయని పెంచే వారు మందు బాబులు వారికీ కనీస సౌకర్యని కల్పించకుంటే ఎట్లా చెప్పండి ఇప్పటికైనా వైన్ షాపు నిర్వాహకులకు తెలియజేయునది ఏమనగా సిటింగ్ ప్రదేశం లో వైన్ షాప్ రాత్రి 10 గంటల వరకు ఉనంత వరకు ఆ ప్రదేశం లో వాటర్ సప్లే అందించండి నీటిగా ఉంచండి ఆ ప్రదేశం లో ఒక్క 6 ఫ్యాండ్లు ఏర్పాటు చేయండి ఆ ప్రదేశం లో ఎమ్ చెత్త లేకుండా చూసుకోండి అని మందు బాబులు కోరుతున్నారు



# అంబేద్కర్ విగ్రహాన్ని దర్శించుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి గారి పర్మిషన్ తీసుకోవాలా?

**మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ డా. కొడుగల్ యాదయ్య**

జడ్చర్ల ఏప్రిల్ 7, (నిజం చెపుతాం)ఏప్రిల్ 14 లోపు అంబేద్కర్ గేట్లకు ఉన్న తాళాలు తొలగించాలి?హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్- సెక్రటేరియట్ దగ్గర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం భారత దేశంలో మొట్టమొదటగా తెలంగాణలో 125 అడుగుల కాంస్య విగ్రహం 2023 ఏప్రిల్ 14 నాడు కేసీఆర్ గారు మరియు అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ ఇద్దరు కల్సి ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేయడం జరిగిందిఅంబేద్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు.అంబేద్కర్ ఎడమ చేతిలో భారత రాజ్యంగ్రంధంమ్యూజియంలైబ్రరీవెడల్పు 45-5 అడుగులు11-40 ఎకరాల భూమి.పార్లమెంట్ ఆకారంలో దిమ్మె ఎత్తు 45.5విగ్రహం బరువు 465 టన్నులువిగ్రహం నిర్మాణ సమయం 14-4-2016 నాడు భూమిపూజ. 14-4-2023 నాడు ఆవిష్కరణ. 7 సంవత్సరాలువిగ్రహం వ్యయం 146 కోట్లుఇంత మాన్నికైనా అంబేద్కర్ విగ్రహాని చూడకుండా గేటుకు తాళాలు వేసి దళితుల మనోబావలను దెబ్బతీసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .ఇట్టి విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గాని సోషల్ వెల్ఫర్.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ గాని. కార్మిక శాఖ మంత్రి వివేక్ గాని.పంచాయతీ రాజ్. శిశు సంక్షేమ శాఖ మంత్రి సితక్క గాని.ఇతర దళిత ఎంపీ . ఎమ్మెల్యే లు ఎస్సీ. రిజర్వేషన్ మీద గెలిచి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్ కు జరుగుతున్నఅన్యాయం గురించి ఎవ్వరూ సీఎంతో మాట్లాడక నోరు తెర్వక పోవడం సిగ్గు చేటైన విషయం దీనిని తీవ్రంగా ఖండించు చున్నాను

# 100 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది




జడ్చర్ల ఏప్రిల్ 7, (నిజం చెపుతాం) క్లాసుమేట్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు మీడియం బాదేపల్లి జిల్లా మహబూబ్ నగర్ స్కూల్లో 100 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి వాటర్ బాటిల్స్ అందించిన దాత చిత్తనూరి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు క్లాసుమేట్ క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి ప్రదీప్ సభ్యులు వెంకటయ్య వాసవి క్లబ్ రీజన్ సెక్రెటరీ లట్టుపల్లి శేఖర్ జోన్ చైర్మన్ రామకృష్ణ ప్రధానోపాధ్యాయురాలు అమరావతి ఉపాధ్యాయులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ42 మందికి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



రాజాపూర్ ఏప్రిల్ 7, (నిజం చెపుతాం)
పేద కుటుంబాల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది -- ఎమ్మెల్యేరాజాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మండలంలోని వివిధ గ్రామాల 42 మంది లబ్ధిదారులకు చెక్కులను శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్య తరగతి కుటుంబాల అమ్మాయిల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.
అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని, ఎవరూ మధ్యవర్తుల మాటలు నమ్మకూడదని సూచించారు. ప్రజలకు మరింత సేవ చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుడు నరసింహ యాదవ్ తల్లి మరణంపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంతాపం



జడ్చర్ల ఏప్రిల్ 7, (నిజం చెపుతాం)కావేరమ్మపేటలో అంజమ్మ పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళుల నరసింహ యాదవ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే మున్సిపాలిటీలోని కావేరమ్మపేటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు నరసింహ యాదవ్ మాతృమూర్తి అంజమ్మ మరణ వార్త తెలిసి శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం కావేరమ్మపేటలోనీ వారి నివాసంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసింహ యాదవ్ ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.అంజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ఎమ్మెల్యే ప్రార్థించారు.

# రైతుని రారాజు చేయడమే డెకో సీడ్స్ లక్ష్యం




**- డెకో - 715 విత్తనంతోనే రైతన్నకు అధిక దిగుబడి**

**- నర్సంపేట సేల్స్ ఆఫీసర్ రాజ్ కూమార్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 07(నిజం న్యూస్ )మొక్కజొన్న సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలను ఎంచుకోవడం ద్వారా రైతులు మంచి లాభాలు పొందవచ్చని డెకో సీడ్స్ నర్సంపేట మార్కెట్ సేల్స్ ఆఫీసర్ నాంపెల్లి రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో డెకో సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రాజుల పాటి ఐలయ్య పంట పొలం వద్ద డెకో -715 హైబ్రిడ్ మొక్క జొన్న విత్తనం పై 'రైతు క్షేత్ర ప్రదర్శన' నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, (డెకో -715 ) రకం మొక్కజొన్న విత్తనం తక్కువ పెట్టుబడితో, చీడపీడలను తట్టుకొని నాణ్యమైన మరియు అధిక దిగుబడిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా కంకి కండె చివరి వరకు నిండుగా గింజలు ఉంటాయని,గింజ బరువుగా ఉండటంతో పాటు, మార్కెట్‌లో మంచి ధర పలుకుతుందని రైతులకు వివరించారు. అనంతరం ఈ సందర్భంగా రైతు , తాను సాగు చేసిన డెకో 715 పంట ఎదుగుదల, కంకి పరిమాణంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ తన అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్నెపెల్లి హరిహర ఫర్టిలైజర్స్ డీలర్ ఇజ్జగిరి నరసింహస్వామి,లక్నెపెల్లి గ్రామ రైతులు, పాల్గొన్నారు.

# ఉత్తమ తల్లి-శిశు ఆరోగ్య సేవలకు గుర్తింపు



మహబూబాబాద్,జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 07(నిజం న్యూస్ )రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఆరోగ్య సేవలందించినందుకు కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కామారం సబ్ సెంటర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తు గారి చేతుల మీదుగా ప్రదానం చేశారు.
గర్భిణీ స్త్రీల ముందస్తు నమోదు (ఎర్లీ రిజిస్ట్రేషన్ ), నాలుగు తప్పనిసరి ఏఎన్‌సీ పరీక్షలు (4 ఏ ఎన్ సి చెక్ -అప్స్ ), పూర్తి రోగనిరోధక టీకాలు (ఫుల్ ఇమ్యూనిజషన్ ) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కామారం సబ్ సెంటర్ విశేష ప్రతిభ కనబర్చినందుకు ఈ పురస్కారం లభించింది.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, కామారం సబ్ సెంటర్ సిబ్బంది కృషి ఇతర ఆరోగ్య కేంద్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి-శిశు ఆరోగ్య సేవలను మెరుగుపరచడంలో వారి నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ విజయానికి కృషి చేసిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లు మరియు ఇతర సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్యానికి మరింతగా తోడ్పడాలని ఆకాంక్షించారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ..

**నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ**

**సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక**

రామగుండం ఏప్రిల్ 7, (నిజం న్యూస్)జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో.. పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10 వ తేదీన,జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ..నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని,అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని,ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా, ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్య





రామగుండం ఏప్రిల్ 7, (నిజం న్యూస్)జవహర్ నగర్‌లోని 54 వ,డివిజన్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని 54 వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో.. నిర్వహించగా, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్యతో కలిసి,ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి ముగ్గు పోశారు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని,ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా,ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. పలువురు కార్పోరేటర్లు,స్థానిక ప్రజలు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మధ్యవర్తులను నమ్మవద్దు -ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజావాణి ద్వారా.. నేరుగా సమస్యల పరిష్కారం**



రామగుండం ఏప్రిల్ 7, (నిజం న్యూస్)ప్రజల సమస్యల పరిష్కారానికి ఎటువంటి మధ్యవర్తులు అవసరం లేదని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సేవలు అందించే పేరుతో.. కొంతమంది మధ్యవర్తులు మోసాలకు పాల్పడుతున్నట్లు గమనించామని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కొందరు వ్యక్తులు భూ భారతి సమస్యలు పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ పథకాలలో ఎంపిక చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఇలాంటి వ్యక్తులకు ఎటువంటి అధికారిక గుర్తింపు లేదని,వారు ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు.ఎవరైనా సమస్య పరిష్కారం పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే ఒక్క పైసా కూడా..ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా జిల్లా కలెక్టర్ లేదా ఉన్నతాధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు.అలాగే బుధవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ ప్రజలను కలుసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మధ్యవర్తులను నమ్మి డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఈ నెల 26 నుంచి, 27 వరకు రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు..

**జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ.సురేష్**



రామగుండం ఏప్రిల్ 7, (నిజం న్యూస్) తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో.. 2026-27 విద్యా సంవత్సరానికి గాను, నాలుగో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు ఈ నెల 26 నుండి,27 వరకు మేడ్చల్ జిల్లాలోని హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయిలో.. నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఏప్రిల్ 26 మధ్యాహ్నం1:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల లోపు, హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని,ఆధార్ కార్డు,పుట్టిన తేదీ, ధృవీకరణ పత్రం, పాఠశాల నుండి 3వ తరగతి స్టడీ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు,కుల ధృవీకరణ పత్రం (ఒరిజినల్ ,4 సెట్ల జిరాక్స్ కాపీలు), 5 పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. పెద్దపల్లి జిల్లా నుంచి కొమ్మ శ్రేనిక (జూలపల్లి),తంగెళ్ల శ్రీహిత (సుల్తానాబాద్),గోపతి అనన్య (ఓదెల),చెర్ల ఆకాంక్ష (పెద్దపల్లి), ఏదుల్ల ప్రజ్వల్ (ధర్మారం),కుక్కల శివ కేశవ (పెద్దపల్లి), కత్తెరమల్ల శ్రేనిక్ (అంతర్గాం) పాటిబండ్ల వికుల్ (రామగుండం), ఆరెల్లి హిమాన్షు (గోదావరిఖని), మనుబోతుల విరాజ్ చంద్ర (మంథని), చింతముల్ల సిద్ధార్థ్ (జూలపల్లి) విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఇతర వివరాల కోసం..సెల్. 9989090097 ,9963960063 నంబర్ల లో సంప్రదించ వచ్చని,క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వైర విహారంతో రెచ్చిపోతున్న వీధి కుక్కలు

పర్వతగిరి నిజం న్యూస్ మండలంలోని కల్లెడ గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది పలువురు గ్రామస్తులపైదాడి చేసి తీవ్రంగా కరిచింది గ్రామానికి చెందిన చిరుత సతీష్ పై దాడి చేసి కరవగా అతడి ఎడమ చేయి కింద పడింది దీంతో బాధితుడు నొప్పితో విలవిల్లాడాడు ఇదే కుక్క బూర్గు మల్ల గ్రామంలో ఓ మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది



# పదో వార్డులో నీటి సమస్యను పరిష్కరిస్తా

**-సొంత ఖర్చులతో బోరు వేయించిన 10 వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్**




మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 07(నిజం చెపుతాం) తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో నీటి సమస్య లేకుండా పరిష్కరిస్తానని పదో వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ తెలిపారు. వార్డులోని గడి పక్కన ప్రజలు నీళ్లకు ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి తన సొంత ఖర్చులతో మంగళవారం బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వార్డులో అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళ్తానని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా వార్డు ప్రజలు సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఉప్పల్ రెడ్డి,రాంరెడ్డి,మోహన్ రెడ్డి, నర్సింగోజు భగవంతయ్య, గూడ శ్రీనివాస్,నర్సింగోజు నరసింహాచారి,ఆకారపు సురేష్, నర్సింగోజు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు.



పర్వతగిరి నిజం న్యూస్అనూహ్య మలుపు తిరిగిన ఆటో డ్రైవర్ కుమారస్వామి జీవితం. పర్వతగిరి మండలం, లోని వడ్లకొండ గ్రామానికి చెందిన కందికొండ కుమారస్వామి జీవితం అనూహ్య మలుపు తిరిగింది. కుటుంబాన్ని పోషించడానికి ఆటో నడుపుతూ సాధారణ జీవితం గడిపిన ఆయన, అనారోగ్యంతో పాటు జరిగిన ప్రమాదాల కారణంగా నేడు మంచానికే పరిమితమయ్యాడు.

కొన్ని సంవత్సరాల క్రితం కుమారస్వామికి షుగర్ వ్యాధి నిర్ధారణ అయింది. అప్పటి నుంచి మందులు వాడుతూ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే ఒక రోజు ఆటోకు సంబంధించిన ఇనుప వస్తువు అతని కాలి వద్ద గాయపరచడంతో పరిస్థితి విషమించింది. ఆ గాయం ఇన్ఫెక్షన్‌గా మారి మొదట పాదం, తర్వాత తొడ వరకు వ్యాపించింది. వైద్యుల సూచన మేరకు కుడి కాలును తొడ వరకు తొలగించాల్సి వచ్చింది. ఈ దుర్ఘటన నుంచి కోలుకునేలోపే మరొక కాలు కూడా సమస్యకు గురైంది. నరాల్లో రక్త ప్రసరణ సరిగా లేకపోవడంతో ఆ కాలును కూడా మోకాలి కింద వరకు తొలగించాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కుమారస్వామి పూర్తిగా కదలలేని స్థితికి చేరుకున్నాడు. ఇప్పటివరకు ఆటో నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకొచ్చిన ఆయన, ఒక్క సంవత్సరంలోనే పూర్తిగా ఆధారపడే పరిస్థితికి చేరుకోవడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. జీవనోపాధి లేక, వైద్య ఖర్చులు పెరిగిపోవడంతో కుటుంబంపై భారం మరింతగా పెరిగింది. ఈ నేపథ్యంలో దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి కుమారస్వామికి వీల్‌చైర్‌తో పాటు ఆర్థిక సహాయం అందించాలని ఆయన వినమ్రంగా కోరుతున్నారు. మనుషుల సహానుభూతి, దాతృత్వం అతని కుటుంబానికి మళ్లీ ఆశాకిరణం చూపగలదు.

# ఉత్తమ తల్లి-శిశు ఆరోగ్య సేవలకు గుర్తింపు



మహబూబాబాద్,జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 07(నిజం న్యూస్ )రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఆరోగ్య సేవలందించినందుకు కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కామారం సబ్ సెంటర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తు గారి చేతుల మీదుగా ప్రదానం చేశారు.

గర్భిణీ స్త్రీల ముందస్తు నమోదు (ఎర్లీ రిజిస్ట్రేషన్ ), నాలుగు తప్పనిసరి ఏఎన్‌సీ పరీక్షలు (4 ఏ ఎన్ సి చెక్ - అప్స్ ), పూర్తి రోగనిరోధక టీకాలు (ఫుల్ ఇమ్యూనిజషన్ ) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కామారం సబ్ సెంటర్ విశేష ప్రతిభ కనబర్చినందుకు ఈ పురస్కారం లభించింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, కామారం సబ్ సెంటర్ సిబ్బంది కృషి ఇతర ఆరోగ్య కేంద్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి-శిశు ఆరోగ్య సేవలను మెరుగుపరచడంలో వారి నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎమ్‌లు మరియు ఇతర సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్యానికి మరింతగా తోడ్పడాలని ఆకాంక్షించారు.

# సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి విరాళం



పర్వతగిరి నిజం న్యూస్రోల్లకల్ గ్రామమ్లో నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ టెంపుల్ నిర్మాణం కోసం సహాయంగా గ్రామానికి చెందిన లూనావత్ రవీందర్ (హనుమకొండ ఆర్టిసి ఏవో) గారు సేవలాల్ మహారాజ్ మేరమా యాడి గుడి నిర్మాణం కోసం మొదటి దశ విరాళంగా 50,016/- రూపాయలు ఈరోజు ఇవ్వడం జరిగింది. వారికి వారి కుటుంబానికి సేవలాల్ మహారాజ్ మేరమయాడి ఆశీస్సులు ఉండాలని కోరుతూ, మరి రాబోయే రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు వారు గాని వారి కుటుంబ సభ్యులు గాని అందించాలని ఆశిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో మండల సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, రోల్లకల్ గ్రామ సర్పంచ్ దేవీ దేవి మంగ్యా నాయక్, గ్రామ బీసీ నాయకులు నాగపురి లింగం, మాల్యా తండా సర్పంచ్ భూక్య మంజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్**



మహబూబాబాద్ ,ఏప్రిల్, 07,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడే ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, ఆరోగ్యం అనేది కేవలం వ్యాధులు లేకపోవడమే కాకుండా సంపూర్ణ శారీరక, మానసిక, సామాజిక స్వస్థత కలిగి ఉండే స్థితి అని తెలిపారు. అయితే, ప్రజలు ఎక్కువగా శారీరక ఆరోగ్యంపైనే దృష్టి పెట్టి మానసిక, సామాజిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.

2026 సంవత్సరానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన థీమ్ “టూగెథెర్ ఫర్ హెల్త్ -- స్టాండ్ విత్ సైన్స్ ” ను ప్రస్తావిస్తూ, అపోహలు, మూఢనమ్మకాలను విడిచిపెట్టి శాస్త్రీయ వైద్య విధానాలను నమ్మాలని సూచించారు.

మరింతగా, ఆరోగ్యం ప్రతి వ్యక్తి చేతుల్లోనే ఉందని, సోషల్ మీడియా ద్వారా వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా వైద్యులు, నర్సులు, ఆశా కార్యకర్తలు, శాస్త్రవేత్తలు ఇచ్చే నిజమైన సమాచారం పాటించాలని పిలుపునిచ్చారు.

జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలి, కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడి కారణంగా అనేక వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. వారానికి కనీసం 5 రోజులు 30--60 నిమిషాల వ్యాయామం చేయడం, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవడం, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం అవసరమని సూచించారు.

అలాగే ఆహారం, నీరు, గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, అందరి సహకారంతో సమాజం ఆరోగ్యవంతంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సుధీర్, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య విద్యా బోధకులు, ఎంపిహెచ్ఈఓ నరేశ్, సూపర్‌వైజర్ సక్రి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ భద్రతకు సీసీ కెమెరాలే కవచం ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్



గూడూరు ఏప్రిల్ 07 నిజం చెబుతాం గూడూరు పోలీస్ స్టేషన్‌పై ఆకస్మిక తనిఖీ, పోనుగోడు గ్రామ సందర్శన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గూడూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ గదులు, రికార్డుల నిర్వహణ, పని విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్టేషన్‌లో సిబ్బంది సంఖ్య, వారి విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి గురించి గూడూరు గిరిధర్ ను ఎస్సైని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, గ్రామపంచాయతీల వివరాలు, అక్కడ అమలు చేస్తున్న భద్రతా చర్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం ఎస్పీ ఎంపిక చేసిన గ్రామపంచాయతీ అయిన పోనుగోడు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో హెల్మెట్ వినియోగం అమలు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు పర్యవేక్షణ విధానాన్ని పరిశీలించారు. గ్రామస్థులు తీసుకున్న నిర్ణయాలతో హెల్మెట్ వినియోగం కచ్చితంగా అమలవుతున్న తీరు, గ్రామమంతా సీసీ కెమెరాల కవరేజీలో ఉండడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గ్రామ భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు మరియు పోలీస్ శాఖ కలిసి పనిచేస్తే గ్రామాలను నేర రహితంగా, సురక్షితంగా మార్చుకోవచ్చని ఎస్పీ తెలిపారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలు గ్రామాల్లో ఉచిత కంటి పరీక్షల శిబిరం





పర్వతగిరి నిజం న్యూస్ మండలంలోని రోళ్ళకల్, నారాయణపురం గ్రామాల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం (7వ తేదీ) ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి, హనుమకొండ వారి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ట్రై సిటీ సహకారంతో స్థానిక ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి బిక్షపతి హాజరై శిబిరాన్ని అభినందించారు. రోళ్ళకల్ సర్పంచ్ దేవి మంగ్య నాయక్, ఉపసర్పంచ్ ప్రశాంత్, నారాయణపురం సర్పంచ్ జంపా, ఉపసర్పంచ్ ఉమా స్కైలాబ్ పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 50 మంది పెద్దలు, 40 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో కంటి సమస్యలు ఉన్న 15 మందికి హనుమకొండలోని ఆసుపత్రిలో త్వరలో ఉచిత ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు లయన్ రవీందర్ రెడ్డి, లయన్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ట్రై సిటీ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, సీనియర్ సభ్యులు నరసింహారెడ్డి, కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, జేవీఆర్ విజయభాస్కర్ రావు, స్వామి, సంపత్, జలెంధర్, అరవింద్ కుమార్, వీరేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుమలత, ప్రజ్వల్ సంస్థ కార్యకర్తలు కోమల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు..







**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష- వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు..**

రామగుండం ఏప్రిల్ 7, (నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో..పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు,నిందితుల అరెస్టులు,దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు,పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు. దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో..ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు. రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో.. గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక “అరైవ్-అలైవ్”కార్యక్రమం ద్వారా.. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో.. మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి,అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# గంగాపూర్‌లో పత్తి మార్కెట్ లో మక్కల కొనుగోలు కేంద్రం

**ప్రారంభం రైతుల శ్రమకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందిరైతులకు మద్దతు ధరలలు అందేలా చర్యలు -- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల ఏప్రిల్ 7, (నిజం చెపుతాం) మండలంలోని గంగాపూర్ గ్రామ వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులు నేరుగా ప్రభుత్వానికి తమ పంటను విక్రయించుకునేలా ఈ కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ మక్కలను విక్రయించుకునేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కేంద్రంలో కల్పించామని తెలిపారు. రైతుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ కోనేటిపుష్పలతనర్సింహులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ అధికారులు, రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతల హైవే కు టోల్ ప్లాజా పెట్టి వసూళ్లు.

**రోడ్డు మరమ్మత్తు లేదు, టోల్ పేరుతో దౌర్జన్యం.**

**నిద్రమత్తులో జాతీయ రోడ్ ట్రాన్స్పోర్ట్ హైవే శాఖ.**

**70 కిలోమీటర్ల వరకు, గుంతలు పగుళ్ల రోడ్డు, కానీ వసూళ్లు.**

**కాసులు దండుకొనుటకే, టోల్ ప్లాజా పేరుతో వసూళ్ల పర్వం.**

భూపాలపల్లి, మహాదేవపూర్: ఏప్రిల్ 6 (నిజం న్యూస్) టోల్ ప్లాజా వస్తుంది అంటేనే వాహనదారులకు, అంతర్జాతీయ స్థాయి, రహదారి వస్తుందని, అలాగే టోల్ ప్లాజా ఉంది అంటే, జాతీయ రహదారి ఏర్పాటుచేసి అద్భుతమైన రోడ్డును వేసి ఉంటుందని అనుకోవడం సహజం, జాతీయ రహదారుల్లో టోల్ ప్లాజా ఉన్న ప్రాంతాల్లో వాహనదారులు ఎక్కువగా వెళ్ళుటకు ఇష్టపడతారు ఎందుకంటే, ఇబ్బంది లేని ప్రయాణం, నిత్యవసరానికి సహాయం లాంటివి అందుబాటులో ఉంటాయని నేషనల్ హైవే టోల్ ప్లాజా ప్రాంతాల నుండి వెళ్ళుటకు ప్రధాన కారణం. కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహారాష్ట్ర సరిహద్దుకు ఆనుకొని ఉన్నటువంటి కాళేశ్వరం తోపాటు, మహారాష్ట్ర నుండి నాసిక్ వరకు మరో జాతీయ రహదారి ఉంది. అలాగే ఎన్ హెచ్ 353 సి జాతీయ రహదారిని ఏర్పాటుచేసి, కాటారం మండలం మేడిపల్లి, బస్వాపూర్ వద్ద 536379 కోడ్ గల టోల్ ప్లాజాలు ఏర్పాటు చేయడం జరిగింది, దీని పరిధి 33.7.3 దూరంగా నిర్ణయించడం జరిగింది. ప్రస్తుతం ఈ టోల్ ప్లాజా పరిధిలోని జాతీయ రహదారి, గుంతల రహదారిగా మారి ఉన్నప్పటికి, టోల్గేట్ మాత్రం దర్జాగా వసూలు చేయడం జరుగుతుంది. జాతీయ రహదారి టోల్గేట్ సదుపాయాలు, మేడిపల్లి టోల్ గెట్ పరిధిలో మాత్రం శూన్యంగా ఉన్నప్పటికీ, దౌర్జన్యాలతో టోల్ గెట్ వసూళ్లు చేయడం,లో ఈ టోల్ గెట్ లెక్కలేని సందర్భాల్లో అనేక సంఘటనలతో తెరపైకి రావడం కూడా జరిగింది. కానీ శాఖ మాత్రం కనీస స్పందన లేకుండా నేటికీ గుంతల రోడ్డుకు వాహనాల నుండి టోల్ చార్జీలు మాత్రం జోరుగా వసూలు చేస్తుంది.

**రోడ్డు మరమ్మత్తు లేదు, టోల్ పేరుతో దౌర్జన్యం.**

మేడిపల్లి టోల్ పరిధి 33,733 కిలోమీటర్ల పరిధిలో టోల్ విధించినప్పటికీ, టోల్ ప్లాజా నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రం సుమారు 20 కిలోమీటర్ల వరకు ఉంటుంది. మరోవైపు మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం 30 కిలోమీటర్ల వరకు, తెలంగాణ మహారాష్ట్ర రెండు రాష్ట్రాల రవాణా కోసం గోదావరి నదిపై ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర వంతెన వరకు మేడిపల్లి టోల్ ప్లాజా నేషనల్ హైవే 353 సి పరిధిలోకి వస్తుంది. కానీ జాతీయ రహదారి కేవలం గుంతల మయంగా ఉన్నప్పటికీ వాహనాల రాకపోకలకు అనేక ఇబ్బందులు, రోడ్డు ప్రమాదాలు కూడా శరమాములు గా కొనసాగుతున్నప్పటికీ, మరమ్మతుకు జాతీయ రహదారి బిటి రోడ్డు నిర్మాణానికి మాత్రం నేషనల్ హైవే పట్టించుకోవడం లేదు, సుమారు టూల్ ప్లాజా పరిధిలోని 33 కిలోమీటర్ల రోడ్డు ఎక్కడ చూసినా, ఉడుపులు దుడుపులతో, వాహనాలు వెళ్లలేని పరిస్థితి, కనీస అజాగ్రత్త వహించిన, మృత్యు ఒడిలోకి వెళ్లడం ఖాయంలా మారి ఉన్నారు టోల్ ప్లాజా పరిధిలోని రహదారిపై, జాతీయ రహదారుల శాఖ వసూళ్లకు తప్ప మరమ్మత్తుల పై శ్రద్ధ లేకుండా వాహనాల నుండి టోల్ వసూలు చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తుంది.



**నిద్రమత్తులో జాతీయ రోడ్ ట్రాన్స్పోర్ట్ హైవే శాఖ.**

జాతీయ హైవే శాఖ మేడిపల్లి టోల్ ప్లాజా కేవలం వసూళ్ల కొరకే ఏర్పాటు చేసిందని, టూల్ ప్లాజా మరియు జాతీయ రహదారి మరమ్మత్తు విషయంలో, నిద్రమత్తులో కొనసాగుతుందని చెప్పడానికి మేడిపల్లి టోల్ ప్లాజా ఒక ప్రత్యక్ష సాక్ష్యం. టోల్ ప్లాజా వద్ద కనీస రోడ్డు మరమ్మత్తులు, లేకపోయినప్పటికీ జాతీయ రహదారి శాఖ అధికారులు పట్టించుకోకపోవడం, కూల్ క్లోజ్ అవ్వదు, పూర్తిగా రోడ్డు చనిపోయి కంకర బయటికి వచ్చి ఉన్నప్పటికీ, వాహనాల నుండి మాత్రం టోల్ టాక్స్ వసూళ్లను మాత్రం ఆపడం లేదు, టోల్ గేట్ వద్ద మరమ్మత్తులే కాకుండా, జాతీయ రహదారి టోల్ టాక్స్ నిబంధనలో భాగమైన, మౌలిక వసతుల కల్పనకు కూడా నోచుకోకుండా పోయింది. భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి మొదలుకొని, కాటారం మండలం తోపాటు మహాదేవపూర్ మండలం నుండి వయా కాళేశ్వరం లోని అంతరాష్ట్ర వంతెన వరకు, 353 సి నేషనల్ హైవే తోపాటు టోల్ ప్లాజా పరిధి 70 కిలోమీటర్ల వరకు, గుంతల రోడ్డు తో పాటు అనేక కిలోమీటర్ల వ్యాధిలో, జాతీయ రహదారి నాసరికం పనులతో సమయానికి ముందే చెడిపోవడం జరిగింది. కానీ లక్షల కోట్ల రూపాయలు టోల్ పేరుతో వసూలు చేస్తూ జాతీయ రహదారి మరమ్మత్తులు మాత్రం నోచుకోకుండా పోయింది. మేడిపల్లి టోల్ ప్లాజా కేవలం వాహనదారులకు ప్రజలకు, నాణ్యమైన రహదారి బదులు గుంతలు మరియు ఓడుతరుపులు ఉన్న రహదారి పై వాహనాల రాకపోకలకు, ప్రజల ప్రాణాలు లెక్కచేయకుండా కేవలం టోల్ వసూల్ చేయడమే లక్ష్యంగా మారిందని చెప్పడానికి టోల్ ప్లాజా నుండి 70 కిలో మీటర్ల వరకు చెడిపోయి ఉన్న రోడ్డె సాక్ష్యం. చర్యలు తీసుకోవాల్సిన జాతీయ రోడ్డు నిర్మాణ శాఖ రుద్రమత్తులో ఉండి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ మేడిపల్లి టోల్ ప్లాజా కు వసూళ్ల కొరకు ప్రోత్సహిస్తుందని చెప్పడంలో సందేహం లేదు......

# ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలి







**స్టైల్ కంటే సేఫ్టీ ముఖ్యం.**

**ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలి.**

**వాహనదారులకు హెల్మెట్ చాలా అవసరం.**

**రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి.**

**కొరవి ఎస్ఐ గండ్రాతి సతీష్.**

**మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్.**

మహబూబాబాద్ జిల్లా, కురవి,(నిజం చెపుతాం )ఏప్రిల్ 7 :కురవి మండలం పిలిగుండ్ల తండ లోని గ్రామపంచాయతీ కార్యాలయంలోని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్ ఆదేశాల మేరకు నో హెల్మెట్ నో బైక్ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించగా రోడ్డు ప్రమాదాలలో యువకులు మరణిస్తున్నారని మత్తు పదార్థాలకు బానిసైతున్న యువకులను రక్షించేందుకే యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.జిల్లాలో విపరీతంగా పెరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలను అరికట్టే విధంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని పిలిగుండ్ల పంచాయతీ లో హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్ పంపిణీ చేయడం జరుగుతుంది.గ్రామ సర్పంచ్ బానోతు రమేష్ నాయక్ పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామంలో రోడ్డు ప్రమాదలు మరణాలు,బాధితులు ఉండకూడదు అనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నాణ్యమైన ఐసిఐ మార్క్ హెల్మెట్ ధరించాలని,వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ వాడాలన్నారు.కార్యక్రమలో ముఖ్య అతిథులుగా కొరవి ఎస్ఐ గండ్రాతి సతీష్, కొరివి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, జిల్లా మార్కెట్ చైర్మన్ ఇస్లావ సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్ పాల్గొని వారి చేతుల మీదుగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెంట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొరివి ఎస్ఐ మాట్లాడుతూ.... జిల్లాలోనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని స్టైల్ కంటే సేఫ్టీ ముఖ్యమని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రమాదాలను అరికట్టాలని కొరివి ఎస్సై ప్రతి ఒక్కరికి వివరించారు.ముఖ్యంగా రాష్ట్రంలో యువకులు ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసై వారి భవిష్యత్తును చిన్నాభిన్నం చేసుకుంటున్నారని అన్నారు.చేతికొచ్చిన కొడుకు కుటుంబాన్ని ఆదుకుంటాడని కన్న తల్లిదండ్రుల పిల్లల మీద ఎంతో ఆశలు పెట్టుకొని వారిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలనుకుంటే వారు మద్యం మత్తుకు డ్రగ్స్ కు బానిసై రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా చనిపోతున్నారని అన్నారు.ఎక్కువగా యువకులు ఉన్న దేశం మనది రానున్న రోజుల్లో యువకులు లేకుంటే మన దేశం చిన్న భిన్నం అవుతుందన్నారు.దేశం కోసం మన ఆర్మీ ఎన్నో ప్రాణ త్యాగాలు చేస్తున్నారు. యువకులు వారి అనుభవాలు తెలివితేటలు దేశం కోసం అందించే లోపే మందు మత్తుకు చిత్తవుతున్నారన్నారు.ఇలాంటి వారిని మనం కాపాడుకోకపోతే రానున్న రోజుల్లో మన దేశం మరో దేశానికి దాసోహం అయితామని అన్నారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే యువకులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్కరిని కోరారు.మీ ఇంట్లో రోడ్డు ప్రమాదంలో ఒక్కరిని కోల్పోయిన కుటుంబ పరిస్థితి రోడ్డున పడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో అయ్యగారు పెల్లి సర్పంచ్ నాగన్న,యువ నాయకులు గార్లపాటి భరద్వాజ్, ఉపసర్పంచ్,పాలకమండలి, తండ ప్రజలు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్‌కు జీవిత ఖైదు

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 07(నిజం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య కేసులో నిందితుడు అంగోత్ హరీష్‌కు కోర్టు జీవిత ఖైదు విధిస్తూ కీలక తీర్పు వెలువరించింది.2020 ఆగస్టు 23 అర్ధరాత్రి సమయంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలనే ఉద్దేశంతో హరీష్ అమాయకుడైన బిచ్చగాడు వెంకన్నను లక్ష్యంగా చేసుకుని రైల్వే స్టేషన్ సమీపంలో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం శవాన్ని విభజించి పారేయడం ద్వారా ఘటనకు భీకర రూపం తీసుకొచ్చాడు.ఈ కేసులో పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించగా, కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించింది.కోర్టు తీర్పు:జీవిత ఖైదు శిక్ష
రూ.30,000 జరిమానానిందితుడిపై ఇప్పటికే 18కు పైగా కేసులు నమోదై ఉండగా, ప్రజలను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు వెల్లడైంది.
కేసును సవాల్‌గా తీసుకున్న కేసముద్రం పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడంతో, చివరకు న్యాయం జరిగిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




# మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా డా. గౌరీ ప్రసాద్‌కు అవార్డు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సత్యనారాయణ, మణుగూరు, ఏప్రిల్ 07 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్ విశిష్ట వైద్య సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. ఆరోగ్య సేవల అభివృద్ధి, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయం.

మణుగూరు ప్రాంత ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందేలా ఆయన తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను అందించాయి. ముఖ్యంగా అత్యవసర సేవలు, మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి సేవలను మెరుగుపరిచారు. ఆసుపత్రి సదుపాయాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ, వైద్య సిబ్బందితో సమన్వయం చేస్తూ సేవల ప్రమాణాలను పెంచారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడంలో ముందుండారు. ఈ సందర్భంగా అవార్డు అందించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీహెచ్ఎస్ రవిబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే ఈ అవార్డును మణుగూరు ఏరియా ఆసుపత్రి సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సహచరులు, ప్రజలు డాక్టర్ గౌరీ ప్రసాద్‌ను అభినందించారు.

# నాటోపై ట్రంప్ భస్మాసుర హస్తం

వరం ఇచ్చిన వారినే హతం చేసే భస్మాసురుడిలాగా తయారైంది ట్రంప్ వ్యవహారం. ప్రపంచ సామ్రాజ్యవాద ఆధిపత్యం కోసం సృష్టించకున్న 'నాటో' దేశాలను గత మూడు వారాలనుండి ట్రంప్ వరుసగా బెదరిస్తున్నాడు. ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్ మీద చేస్తున్న దురంహాకార దాడికి ఊహించని ప్రతిఘటనతో పాటు, ఇంటా, బయట వస్తున్న వ్యతిరేకత నుండి బయటపడడానికి నాటో దేశాలపై సామధానదండోపాయాలు ప్రయోగిస్తున్నాడు. అక్రమ యుద్ధం వల్ల సంక్షోభంలో పడిన హార్మోజ్ జలసంధి విముక్తికి కలిసి రావాలని తన మిత్ర దేశాలకు ఇచ్చిన పిలుపుకు నాటో దేశాలు స్పందించక పోవడంతో అహం దెబ్బతిన్న పెత్తందారీగా వ్యవహరిస్తున్నాడు. ఇరాన్ యుద్ధానికి ఎవరి సహాయం అక్కరలేదని తొలుత విర్రవీగిన ట్రంప్.. రోజులు గడిచేకొద్దీ మాటలు మారుస్తున్నాడు. 'నాటో' దేశాల దన్నుతో ప్రపంచంపై పెత్తనం చెలాయించిన అమెరికాను ఇప్పుడు చిన్న దేశాలు సహితం ధిక్కరించే ధోరణి పెరుగుతున్నది. రోజురోజుకు పెరుగుతున్న ఇరాన్ యుద్ధ ఖర్చులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) నుండి వైదొలగుతానని హెచ్చరిస్తున్నాడు. ఉక్రెయిన్‌కు యూరోపియన్ దేశాలు తగినంత సహాయం చేయడంలేదని గత ఏడాదీ ఇలాంటి బెదిరింపులే చేశాడు. గత ఏడు దశాబ్ధాలుగా ప్రపంచ శాంతికి అతిపెద్ద ముప్పుగా మారిన నాటో కూటమికి బీటలు బారుతున్నాయి.

**నాటో ఎందుకు ఏర్పడింది?**

మార్కెట్ల విస్తరణ కోసం సామ్రాజ్యవాద దేశాల మధ్య వచ్చిన ఘర్షణలు రెండు ప్రపంచ యుద్ధాలకు కారణమయ్యాయి. ఈ వినాశానం నుండే సోషలిస్టు సమాజ నిర్మాణం జరిగింది. దేశాలపై పడి దోచుకుతినే సామ్రాజ్యవాదాన్ని, అది సృష్టించిన యుద్ధాలను అడ్డుకునే శక్తిగా సోషలిజం ప్రజల ఆదరణను పొందింది. విముక్తి చెందిన వలస దేశాలు స్వాలంబన విధానాలను అవలంభించాయి. ఈ పరిణామాలు సామ్రాజ్యవాద దోపిడికి కొంత అడ్డుకట్టవేశాయి. గతంలాగా ఒంటరిగా దేశాలను దోచుకోవడం సాధ్యం కాదని గుర్తించిన పెట్టుబడిదారీ దేశాలు తమ మధ్య తాము పోట్లాడుకోకుండా వీలైనంత కాలం సర్ధుబాటు చేసుకోవడానికి ఉమ్మడి ఆర్థిక, సైనిక సంస్థలను ఏర్పాటు చేసుకున్నాయి. అందులో భాగంగా ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు, గాట్ (ఆ తర్వాత డబ్ల్యుటివో) 'నాటో' లాంటివి ఏర్పడ్డాయి. నాటో.. 1949 ఏప్రిల్ 4న స్థాపించబడింది. జాతీయ విముక్తి దేశాలకు, సకల దేశాల శ్రామికులకు అండగా ఆవిర్భవించిన సోషలిస్టు దేశాలను ఉమ్మడిగా అడ్డుకోవడం, వాటికి వ్యతిరేకంగా ఉమ్మడి దాడులకు సిద్ధం కావడం కోసం ఈ 'నాటో' ప్రధాన లక్ష్యం. ఇందులో మొదట 12 దేశాలు వ్యవస్థాపక సభ్య దేశాలుగా వున్నాయి. అవి అమెరికా, బ్రిటన్, నార్వే, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, ఐస్‌లాండ్, ఇటలీ, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్. ఆ తర్వాతి కాలంలో అనేక దేశాలను ఆర్థిక, సైనిక బలం ద్వారా అమెరికా లొంగదీసుకుని ఇందులో సభ్యదేశాలుగా చేసుకుంది, తాజాగా 2024లో చేరిన స్వీడన్‌తో కలిపి 32 దేశాలు 'నాటో' లో వున్నాయి. నాటో ప్రధాన కార్యాలయం బెల్జియంలోని మాన్స్ సమీపంలో ఉంది. 1945లో ఏర్పడిన ఐక్యరాజ్యసమితి ఆర్టికల్ 51 ప్రకారం 'వ్యక్తిగత, లేదా సామూహిక రక్షణ హక్కును పునరుద్ఘాటించే' ప్రాంతీయ భద్రతా సంస్థల ఏర్పాటును అనుమతించింది. ఈ కూటమిలోని ఏ దేశంపై దాడి జరిగినా.. అది అందరిపై దాడితో సమానంగా పరిగణించి ఉమ్మడిగా ఎదుర్కోవడం, తమ వ్యూహాలకనుగుణంగా పొరుగు దేశాల మధ్య ఘర్షణలు సృష్టించడం వాటి ఉద్దేశ్యాలు. గత మూడేళ్లుగా రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధ కాష్టాన్ని రగల్చడం ఇందులో భాగమే.అమెరికా, నాటో దేశాలు పైకి ఏమి చెప్పినప్పటికీ, తమ దేశాలలో వామపక్షం పెరగకుండా నిరోధించడం, సోషలిస్టు శిబిరాన్ని అడ్డుకోవడం, ఆఫ్రికా, ఆసియాలోని జాతీయ విముక్తి ఉద్యమాలు విజయవంతం కాకుండా నిరోధించడం వీరి ఉమ్మడి లక్ష్యం.

**నాటో ప్రమాదకర సంస్థ**


నాటో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర సంస్థ అని ప్రముఖ రాజకీయ శాస్త్రవేత్త పీటర్ గోవాన్ అభిప్రాయపడ్డారు. 1999లో నాటో కూటమి యుగోస్లేవియా పై బాంబు దాడులు చేసిన సందర్భంలో ఆయన ఇలా రాశారు. 'మనం రెండు దురదృష్టకర వాస్తవాలను గుర్తుంచుకోవాలి: మొదటిది, నాటో దేశాలు ప్రపంచంలోని అసమానతలను (సైనిక, ఆర్థిక) తీవ్రతరం చేయడానికి, వారి అతిపెద్ద సైనిక, ఆర్థిక శక్తికి సవాల్ విసిరే అన్ని ప్రయత్నాలనూ నాశనం చేయడం. రెండవది, నాటో దేశాలు తమ దేశీయ ఓటర్లను ప్రపంచ జనాభాను మరింత న్యాయమైన, మానవీయ భవిష్యత్తు వైపు నడిపిస్తున్నామని నమ్మించడం. నాటో స్థాపనకు ఒక సంవత్సరం ముందు, అమెరికా విదేశాంగ శాఖలో కీలక అధికారిగా వున్న జార్జ్ కెన్నన్ 'అమెరికాకు ప్రపంచ సంపదలో 50 శాతం ఉంది, కానీ మన జనాభా ప్రపంచ జనాభాలో కేవలం 6.3 శాతం మాత్రమే ఉంది.ఈ అసమానత మనకు, ఆసియా ప్రజలకు మధ్య చాలా ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితిలో, మనం అసూయకు, ఆగ్రహానికి గురి కాకుండా ఉండలేము. రాబోయే కాలంలో మన నిజమైన పని, మన జాతీయ భద్రతకు ప్రతికూల నష్టం లేకుండా ఈ అసమాన స్థితిని నిలుపుకోవడానికి అనుమతించే సంబంధాల నమూనాను రూపొందించడం అవసరం' అన్నాడు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అగ్రరాజ్యంగా ఆవిర్భవించిన అమెరికా ఈ నాటో కూటమికి

## 15 ఏళ్లకే ఆ నరకం చూశాను

టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్న నటి జాన్వీ కపూర్, తన టీనేజ్ రోజుల్లో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని పంచుకుంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన జాన్వీ, టెక్నాలజీ దుర్వినియోగం వల్ల తాను ఎదుర్కొన్న మానసిక వేదనను బయటపెట్టింది.స్కూల్ రోజుల్లో జాన్వీకి కేవలం 15 ఏళ్లు ఉన్నప్పుడు, ఆమె ఫొటోను సాంకేతికతతో అసభ్యకరంగా మార్చి ఒక అశ్లీల వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. తన స్నేహితురాలు ఆ ఫొటోను చూపించే వరకు తనకు విషయం తెలియదని, అది చూసి ఏం చేయాలో పాలుపోక ఎంతో ఏడ్చానని ఆమె ఎమోషనల్ అయింది.సోషల్ మీడియాలో నైతికత ఉండదని ఆ చిన్న వయసులోనే తనకు అర్థమైందని, భవిష్యత్తులో ఇలాంటివి ఎదుర్కోవడానికి అప్పుడే మానసిక ధైర్యాన్ని పెంచుకున్నానని తెలిపింది.ఇప్పుడు తనపై వచ్చే నెగటివ్ కామెంట్లను లేదా మార్ఫింగ్ ఫోటోలను పెద్దగా పట్టించుకోనని జాన్వీ స్పష్టం చేసింది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఇలాంటి సవాళ్లు తప్పవని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవడమే మార్గమని ఆమె యువతకు సూచించింది. కెరీర్ విషయానికి వస్తే... 'దేవర' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన జాన్వీ, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. వీటితో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులతో ఆమె బిజీగా ఉంది.



## గోండ్ తెగల నేపథ్యంలో మైసాహో!



నేషనల్ క్రష్ రష్మిక లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న ఫీమే ల్ – సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మైసా. దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. రష్మిక పుట్టినరోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడు దల చేశారు మేకర్స్. గోండ్ తెగల సాంస్కృతిక నేపథ్యంతో తెరకెక్కుతున్న "మైసా" సినిమాలో రష్మిక ఇందులో ఓ శక్తిమంతమైన గోండ్ మహిళగా కనిపించనున్నారు.


### 'రణబాలి' నుంచి ప్రత్యేక వీడియో..

విజయ్ దేవరకొండ, రష్మి క మందన్న జంటగా రాహు ల్ సంకృత్యన్ దర్శకత్వంలో టీ సిరీస్ సమర్పణలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న క్రేజీ మూవీ "రణబాలి". ఈ సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. "రణబాలి" సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు నేషనల్ క్రష్ రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు ఈ మూవీ మేకర్స్. ఈ వీడియోలో రశ్మిక ఎంత సహజంగా జయమ్మగా మారిపోయిందో చూపించారు. రణబాలి బలం జయమ్మ, అతని సంతోషాలకు కారణం జయమ్మ అంటూ ఈ వీడియోలో పేర్కొనడం ఈ జంట మధ్య ఉన్న ప్రేమను తెలియజేస్తోంది.

## తమిళ టీవీ నటి సుభాషిణి ఆత్మహత్య



బుల్లితెర నటి సుభాషిణి (36) ఆత్మహత్య ఘటన చెన్నైలో కలకలం సృష్టించింది. భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న సమయంలో జరిగిన వాగ్వాదం ఈ దారుణానికి దారితీసినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. చెన్నై పోరూరులోని ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న సుభాషిణి, ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.శ్రీలంకకు చెందిన సుభాషిణి, తన భర్త పిప్పిన్‌తో కలిసి బెంగళూరులో ఉండేది. అయితే వృత్తిరీత్యా షూటింగ్‌ల కోసం చెన్నైలోని పోరూరులో ఒంటరిగా ఉంటోంది. ప్రముఖ టీవీ సీరియల్ 'కయల్' ద్వారా ఆమె మంచి గుర్తింపు పొందింది. సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉంది.పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, నిన్న రాత్రి భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్నప్పుడు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత మనస్థాపానికి గురైన ఆమె ఈ విపరీత నిర్ణయం తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. కుటుంబ సమస్యల కారణంగానే ఆమె గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారని, అదే ఆత్మహత్యకు ప్రేరేపించి ఉండవచ్చని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.ప్రస్తుతం పోరూర్ పోలీసులు కేసు నమోదు చేసి, ఆ వీడియో కాల్ లో జరిగిన సంభాషణలు, ఇతర కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ హఠాత్పరిణామంతో ఆమె అభిమానులు, తోటి నటీనటులు దిగ్భ్రాంతికి గురయ్యారు.



## అందరూ మెచ్చేలా బ్యాడ్ బాయ్ కార్తీక్

హీరో నాగ శౌర్య, రామ్ దేశినా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇంటెన్స్ యాక్షన్ డ్రామా 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రంతో మాస్ అవతార్ తో రాబోతున్నారు. శ్రీ వైష్ణవి ఫిలమ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17వ తేదీన విడుదలకు సిద్ధమవుతున్నది.


ఈ సందర్భంగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నాగశౌర్య మాట్లాడుతూ.. 'ఈ సినిమా ఏప్రిల్ 17న రిలీజ్ అవుతుంది. అందరూ థియేటర్లలో చూసి ఆశీర్వదించాలి. ఖచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని నమ్ముతున్నాను' అన్నారు.

హీరోయిన్ శ్రీదేవి విజయ్కుమార్ మాట్లాడుతూ.. 'బ్యాడ్ బాయ్ కార్తీక్' సినిమా ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదల అవుతుంది. ఈ సినిమాలో నేను ఒక మంచి క్యారెక్టర్ చేశాను. శౌర్యతో



ఫస్ట్ టైమ్ వర్క్ చేస్తున్నాను. ఆయన చాలా ట్యాలెంటెడ్. ప్రేక్షకుల ఆశీర్వాదాలు మాకు ఉండాలి' అన్నారు. ప్రొడ్యూసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 'ఇది మా ఫస్ట్ సినిమా. శౌర్యతో కలిసి ఒక మంచి సినిమా తీశాం. జీ వారికి ఈ సినిమా చూపించగానే, ఓటిటి రైట్స్‌తో పాటు డిస్ట్రిబ్యూషన్ కూడా వారే చేస్తామని చెప్పారు. ఈ సినిమా ఎవరినీ నిరాశపరచదు. కొనుగోలు చేసిన డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిక్యూటివ్స్ అందరూ చాలా హ్యాపీ' అని తెలిపారు.

## విజయ్‌తో ఎఫైర్ రూమర్లపై ఆసక్తికర పోస్టులతో స్పందించిన త్రిష



స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్, నటుడు విజయ్‌తో ప్రేమలో ఉన్నారంటూ సాగుతున్న ప్రచారంపై పరోక్షంగా స్పందించారు. ఈ ఊహాగానాలపై ఆమె నేరుగా వ్యాఖ్యానించకపోయినా, తన సోషల్ మీడియాలో పెట్టిన కొన్ని అర్థవంతమైన పోస్టులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు, నెటిజన్లు ఈ పోస్టుల వెనుక ఆంతర్యాన్ని విశ్లేషిస్తున్నారు.తన సోషల్ మీడియా ఖాతాలో త్రిష షేర్ చేసిన కోట్స్ ఆకర్షిస్తున్నాయి. 'మన శాంతికి భంగం కలిగించే దేన్నైనా వదిలేయాలి', 'మీ విలువ మీకు తెలిసినప్పుడు, ఇతరుల మాటలు మిమ్మల్ని బాధించలేవు' అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ పోస్టులు.. తనపై వస్తున్న పుకార్లకు సమాధానంగానే పెట్టారని పలువురు భావిస్తున్నారు. కొన్నిసార్లు మౌనమే ఉత్తమ సమాధానం అనే భావనను కూడా ఆమె పంచుకున్నారు.గతంలో విజయ్, త్రిష జంటగా నటించిన 'లియో' సినిమా సమయంలో వీరి మధ్య ప్రేమాయణం సాగుతోందంటూ ప్రచారం మొదలైంది. ఇటీవల వీరిద్దరూ విదేశాల్లో కలిశారంటూ కొన్ని ఫోటోలు వైరల్ కావడంతో ఈ పుకార్లు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, ఆ ఫోటోలు మార్ఫింగ్ చేసినవని కొందరు కొట్టిపారేస్తున్నారు.ం